సాక్షి 24|7

వరంగల్ అర్బన్

బుధవారం 23-8-2017


రాజస్థాన్ యువతుల రగడ!

- 3లో

- రోడ్లపై వాహనాల అడ్డగింత.. ఆపై వసూళ్లు
- నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్లలో బస
- అరెస్టుచేసిన వరంగల్ పోలీసులు



వర్షపాతం వివరాలు (మిల్లీమీటర్లు)



జిల్లాలోని చెరువుల్లో నీటి నిల్వలు ఇలా..

మొత్తం చెరువులు	: 760
0-25 శాతం నీరు వచ్చినవి	: 286
25 నుంచి 50 శాతం నీరు వచ్చినవి	: 204
50 నుంచి 75 శాతం నీరు వచ్చినవి	: 161
75 నుంచి 100 శాతం నీరు వచ్చినవి	: 102
మత్తడి పోసిన చెరువులు	: 7



నీటి కుంటను తలపిస్తున్న భీమారం చెరువు

చినుకు.. చింత

జిల్లాలో అంతంతమాత్రంగానే వర్షాలు

- ఖాళీ కుండల్లా దర్శనమిస్తున్న చెరువులు
- 760 చెరువుల్లో మత్తడి పోసినవి 7
- ఖరీఫ్ పంటల దిగుబడిపై అనుమానం
- ఆందోళనలో రైతాంగం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు పూర్తి కావొస్తున్నా.. ఆశించిన మేరకు వర్షాలు పడలేదు. ఫలితంగా గ్రామాల్లోని చెరువులు, చిన్న నీటివనరులు ఖాళీ కుండలుగా దర్శనమిస్తున్నాయి. చిన్న, మధ్యతరహా వనరులు నీరులేక వెలవెలబోతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈసారి కూడా పంటల దిగుబడిపై వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

- సాక్షి, వరంగల్

- 2లో

వరంగల్ అర్బన్ జిల్లాలో మొత్తం 11 మండలాలు ఉండగా.. ఒక్క భీమదేవరపల్లి మండలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది.

బాలహీనత



చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ (ఫైల్)

వివిధ అనారోగ్య సమస్యలతో చితికిపోతున్న చిన్నారులు

- వైద్య పరీక్షల్లో బహిర్గతం
- 30 రకాల వ్యాధులపై పరిశీలన
- ఉమ్మడి జిల్లాలో 31,207 మంది గుర్తింపు
- మహబూబాబాద్ జిల్లాలో అధికం .. జనగామలో అత్యల్పం
- డైక్ సెంటర్‌లో సక్రమంగా అందని వైద్యం
- డాక్టర్ల కొరతతో మరిన్ని ఇబ్బందులు

నర్సంపేట : నేటి బాలలే రేపటి పౌరులు.. బాలలు ఆరోగ్యంగా ఉంటేనే రేపటితరం బాగుంటుంది.. ఆహారపు అలవాట్లలో మార్పు.. పాఠశాలకు వెళ్లి చక్కగా చదువుకోవాల్సిన వయసులో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో

- మిగతా 2లో

రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్‌గా గుడిమల్ల?



- త్వరలో ఖరారు చేయనున్న సర్కారు

- వివరాలు 2లో

ఆర్టీసీ ద్వంద్వ నీతి

- అధికారులకో న్యాయం.. కార్మికులకు మరో న్యాయం
- చేయని తప్పులకు కఠిన శిక్ష

- 8లో

టెక్నోజియాన్ సందడి



అల్క్వీమియా పేరుతో ఆవిష్కరించిన టెక్నోజియాన్ థీం, (ఇన్‌సెట్‌లో) విద్యార్థినుల కేరింతలు

- మెయిన్‌లో

రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా గుడిమల్ల?

సాక్షి, వరంగల్: రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా జిల్లాకు చెందిన గుడిమళ్ల రవికుమార్‌ను నియమించనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి టీఆర్ఎస్ నిర్దేశించిన అన్ని కార్యక్రమాల్లో గుడిమల్ల చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2015లో వరంగల్ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా గుడిమల్ల రవికుమార్ పేరు వినిపించింది. ఆ ఎన్నికల్లో రవికుమార్ పోటీ చేయకపోయినా అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా రాష్ట్రస్థాయిలో ఎస్సీ కమిషన్, సమాచార హక్కు కమిషన్, బాలల హక్కుల రక్షణ కమిషన్లకు చైర్మన్ స్థానాలను భర్తీ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా రవికుమార్ పేరు ఖరారు చేసే అవకాశం ఉంది.

జిల్లాకు చేరిన ట్రాఫిక్ చలాన్ పుస్తకాలు

సాక్షి ఎఫెక్ట్..

వరంగల్: నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు జారీ చేసే (చలాన్)రశీదు పుస్తకాలు మంగళవారం రాత్రి జిల్లాకు చేరుకున్నాయి. కమిషనరేట్ పరిధిలో రెండు నెలల నుంచి చలాన్ పుస్తకాల కొరత ఏర్పడింది. వీటి స్థానంలో వీసీఆర్‌లు రాయడంతో వినియోగదారులకు ఇబ్బందిగా మారింది. దీంతో కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు ఎంవీ యాక్టు తనిఖీలను నిలిపివేసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలపై దృష్టి పెట్టారు. ఈపుస్తకాలను కమిషనర్ ఆఫ్ ప్రింటింగ్ నుంచి తెప్పించుకోవాల్సి ఉన్నా.. పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని అధికారులు పట్టించుకోలేదు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో చలాన్ పుస్తకాల కొరతపై 'సాక్షి'లో పలుమార్లు కథనాలు ప్రచురితం కాగా అధికారులు ఈ అంశంపై దృష్టి పెట్టారు. కాగా కమిషనర్ ఆఫ్ ప్రింటింగ్ నుంచి మంగళవారం రాత్రి చలాన్ పుస్తకాలు వరంగల్ కమిషనరేట్‌కు చేరుకోవడంతో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు మళ్లీ నగరంలో ఊపందుకోనున్నాయి.

నిండని చెరువులు

- మత్తడి పడినవి ఏడే..
- సగం చెరువుల్లో సగంలోపే
- సెప్టెంబరుపైనే ఆశలు
- వర్షాభావంతో ఆందోళనకు గురవుతున్న రైతులు



సగానికి పైగా నిండిన హసన్‌పర్తి చెరువు

సాక్షి, వరంగల్: నైరుతి రుతుపవనాలు ముగింపు దశకు చేరుకుంటున్నా.. జిల్లాలో చెరువులు నిండ లేదు. వర్షాకాలం మొదలై మూడు నెలలు గడిచినా.. ఇప్పటివరకు కేవలం ఏడు చెరువులే మత్తడి పోస్తున్నాయి. మిగిలిన చెరువులు వర్షం, వరద నీటి కోసం ఎదురు చూస్తున్నాయి. వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో మొత్తం 760 చెరువులు ఉన్నాయి. ఇందులో 490 చెరువులు సగం కూడా నిండలేదు.. అంటే అరవైశాతం చెరువులు పొలాలను తలపిస్తున్నాయి. దీంతో ఈ చెరువుల కింద సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటి నిల్వ సామర్థ్యానికి సగానికి పైగా నిండిన చెరువులు 263 ఉన్నాయి. ఇందులో రెండు, మూడు వర్షాలకు మత్తడి పడే చెరువులు 102 మాత్రమే ఉన్నాయి. మిగిలినవి నిండాలంటే భారీ వర్షాలు పడాల్సిందే. మొత్తంగా ఈ సారి రాష్ట్రంలో ఏర్పడిన డ్రై స్పెల్ కారణంగా వర్షపాతం తక్కువగా నమోదైంది. జూలై రెండో వారం నుంచి ఆగస్టు మూడో వారం వరకు వర్షాలు ముఖం చాటేశాయి. దీంతో జూన్, జూలై ప్రారంభంలో కురిసిన వర్షాలకు చెరువుల్లో చేరిన నీరు క్రమంగా ఇంకిపోవడంతోపాటు ఆవిరవుతున్నాయి. దీంతో చెరువుల్లో నీటి మట్టాలు ఆందోళనకరంగా ఉన్నాయి. అయితే.. మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయి.

లోటు వర్షపాతం

గత ఏడాదితో పోల్చితే ఈ సారి ఆగస్టు వరకు సగటు వర్షపాతం తక్కువగా నమోదైంది. 2016లో జూన్, జూలై, ఆగస్టు వరకు సాధారణ వర్షపాతం 710 మిలీమీటర్ల నమోదు కావాల్సి ఉండగా.. 851 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. దీంతో గత ఏడాది చెరువులు నీటితో కళకళలాడాయి. 2017కు సంబంధించి సాధారణ వర్షపాతం 676 మిల్లీమీటర్లు కాగా.. ఇప్పటివరకు కేవలం 600 మిలీమీటర్లు నమోదైంది. జూన్‌లో వర్షాలు సాధారణంగా పడినా జూలై, ఆగస్టులో ముఖం చాటేశాయి. గత ఏడాదితో పోల్చితే సగం మేరకే వర్షాలు పడ్డాయి. నెలరోజులకు మించి వర్షాలు పడలేదు. దీంతో చెరువుల్లో ఉన్న కొద్దిపాటి నీటి వనరులు ఆవిరి, ఇంకిపోవడం రూపంలో తగ్గిపోయాయి. సెప్టెంబర్‌లో భారీ వర్షాలు వస్తేనే చెరువులు నిండే పరిస్థితి ఉంటుంది.

ఒకే మండలంలో ఎక్కువ వర్షపాతం..

వరంగల్ అర్బన్ జిల్లాలో మొత్తం 11 మండలాలు ఉండగా.. ఒక్క భీమదేవరపల్లి మండలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత ధర్మసాగర్, హసన్‌పర్తి మండలాల్లో సాధారణం కంటే కొంచెం ఎక్కువ వర్షపాతం నమోదైనట్లు రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన ఎనిమిది మండలాల్లో సాధారణం కంటే తక్కువే. కాగా, చెరువుల పునరుద్ధరణకు ఉద్దేశించిన మిషన్ కాకతీయ పథకం ఫేజ్–1, 2, 3లో పనులు సాగుతున్నాయి. 713 చెరువుల్లో పనులు జరుగుతుండగా.. ఇందులో సగానికి పైగావాటిల్లో పూడికతీత పూర్తయింది. వర్షపాత లోటు ప్రమాదకరంగా లేకున్నా.. చెరువుల్లో పూడిక తీయడంతో చెరువులు త్వరగా నిండలేదు. సెప్టెంబరులో కురిసే వర్షాల ఆధారంగా చెరువుల కింద జరిగే వ్యవసాయం ఆధారపడి ఉంది.

'న్యాక్'కు ఉద్యోగులు సన్నద్ధం కావాలి

కేయూ వీసీ సాయన్న

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 28, 29, 30 తేదీల్లో న్యాక్ బృందం పర్యటించనుందని, అందుకు అన్నివిధాలుగా తమతమ విభాగాల్లోని సమాచారంతో సన్నద్ధం కావాలని కేయూ వీసీ ఆర్.సాయన్న నాన్‌టీచింగ్ ఉద్యోగులకు సూచించారు. మంగళవారం సాయంత్రం క్యాంపస్‌లోని సెనేట్‌హాల్‌లో నాన్‌టీచింగ్ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాన్‌టీచింగ్ ఉద్యోగులు న్యాక్ బృందం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడమే కాకుండా డాక్యుమెంట్ ఎవిడెన్స్‌ను కూడా చూపించాల్సి ఉంటుందన్నారు. నాన్ టీచింగ్ ఉద్యోగులంతా ఐడెంటిటీ కార్డు, ట్యాగ్‌ను కూడా మెడలో వేసుకోవాలని సూచించారు.

ఇక క్లాస్ ఫోర్త్ కేటగిరీలోని వివిధ విభాగాల్లోని ఉద్యోగులు తప్పనిసరిగా యూనిఫాం తప్పనిసరిగా ధరించాలన్నారు. అందరూ సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తే కేయూకు ఏ ప్లస్ గ్రేడ్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తమ్, ప్రొఫెసర్ గోపి కిషన్ కూడా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మంగళవారం ఉదయం వర్సిటీలోని వివిధ విభాగాల విద్యార్థులతో కూడా సెనేట్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. వీసీ సాయన్న మాట్లాడుతూ విద్యార్థులకు, న్యాక్‌బృందంతో ఇంటరాక్షన్ ఉంటుందని సూచించారు. విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, హాస్టల్ వసతి, బోధన, పరిశోధన అంశాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకుంటారన్నారు. సమావేశంలో ఐక్యూ ఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ కృష్ణమాచార్య పాల్గొన్నారు.

బాలహీనత

▸మొదటిపేజీ తరువాయి

ఫలితం లేకుండా పోతోంది. ఉమ్మడి జిల్లాల వారీగా ఆర్‌బీఎస్‌కే గుర్తించిన సర్వేలో విద్యార్థులు పలు జబ్బులతో చితికిపోతున్నారని తేలింది. ఈ విషయం రాష్ట్రీయ బాలస్వస్థ్ కార్యక్రమంలో బయటపడగా వైద్యం అందించేందుకు కార్యాచరణ మొదలైంది. రాష్ట్రీయ బాలస్వస్థ్ కార్యక్రమాన్ని ప్రభుత్వం గత విద్యాసంవత్సరం ఆగస్టు నుంచి చేపట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చిన్నారుల కు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య బృం దాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక పురుష, ఒక మహిళ ఎంబీబీఎస్ వైద్యులు ఉంటా రు. వీరితో పాటు ఇద్దరు ఆయుష్ వైద్యులు, ఒక ఫార్మసిస్టు, ఏఎన్‌ఎం ఉండేలా చూసుకున్నారు. జిలా నుంచి కేటాయించిన తేదీల వారీగా అంగన్‌వాడీలు, పాఠశాలలకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తారు.

30 రకాల వ్యాధుల వివరాల సేకరణ..

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య బృందాలు పాఠశాలలు, అంగన్ వాడీలు తిరిగి వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఒక్కో బృందం రోజూ తప్పనిసరిగా 120 నుంచి 130 మంది విద్యార్థులను పరీక్షించేలా ప్రణాళిక రూపొందించారు. మొత్తం 30 రకాల ఆరోగ్యపరమైన ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థుల వివరాలను సేకరిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది ఆగస్టు 17వ తేదీ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 31,207 మంది పిల్లలను గుర్తించారు. అందులో వరంగల్ రూరల్ జిల్లాలో 5,254, వరంగల్ అర్బన్‌లో 8,360, మహబూబాబాద్ 8,733, జనగామ 4,157, జయశంకర్ భూపాలపల్లిలో 4,703 మంది ఉన్నారు. వీరిలో ప్రధానంగా దంత సమస్యలతో 5,523, కంటి సమస్యలతో 3,553, రక్తహీనతతో 3,015, పుట్టుకతో వచ్చే గుండె సంబంధ సమస్యలతో 282, చెవిలో చీము కారడం లాంటి ఇబ్బందితో 1,281 మంది పిల్లలు బాధపడుతున్నట్లు గుర్తించారు.

జిల్లా	గుర్తించిన పిల్లలు
వరంగల్ రూరల్	5,254
వరంగల్ అర్బన్	8,360
మహబూబాబాద్	8,733
జనగామ	4,157
భూపాలపల్లి	4,703
మొత్తం	31,207

డైక్ సెంటర్ అంతంత మాత్రమే..

క్షేత్రస్థాయిలోకి వెళ్లిన వైద్య బృందాలు మెరుగైన చికిత్స అవసరమున్న పిల్లలను డీఈఐసీ(డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్)కి రెఫర్ చేస్తారు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో పీడియాట్రిక్ విభాగంలో ఒక చాంబర్‌ను ఏర్పాటు చేశారు. అందులో సరిపడా సిబ్బం దిని నియమించకపోవడంతో అనుకున్న స్థాయిలో వైద్యం అందడం లేదు.

తల్లిదండ్రులు వస్తే..

వైద్య పరీక్షల కోసం వెళ్లిన వైద్య బృందాలే స్వయంగా విద్యార్థులను తీసుకువచ్చి అవసరమైన వైద్య పరీక్షలు చేయించి తిరిగి క్షేమంగా ఇంటి వద్ద దించాల్సి ఉంటుంది. కాగా, డీఈఐసీలో చిన్న పిల్లల వైద్యులు, దంత, కంటి వైద్యులతో పాటు ఫిజియోథెరపీ, వినికిడి లోపం నివారించే.. అన్ని విభాగాల నిపుణులు అందుబాటులో ఉండాలి. వైద్య పరీక్షల కోసం తల్లిదండ్రులు కేవలం పిల్లలను మాత్రమే పంపిస్తున్నారు. ఫలితంగా సమస్యలు వస్తున్నాయి. పంటికి సంబంధించిన చిన్న చిన్న శస్త్ర చికిత్సలు అవసరమవుతాయి. అయితే ఇందుకు విద్యార్థులు భయపడుతున్నారు. అమ్మానాన్నలు లేరనే తాము పళ్లను తీయించుకోమంటున్నారు. ఇతర విభాగాల్లో సైతం ఇలాంటి కొన్ని సమస్యలు వస్తున్నాయి. ఫలితంగా వైద్యులు సైతం వైద్య సేవలు అందించలేకపోతున్నారు. ఇదిలా ఉండగా, విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఒకరిని డీఈఐసీకి తీసుకువస్తే అనారోగ్య సమస్యను వైద్యులు వారికి వివరించి అవసరమైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది.

రాజస్థాన్ యువతుల రగడ!



పోలీసులు అదుపులో ఉన్న యువతులు



కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ చైతన్యకుమార్

- రోడ్లపై వాహనాల అడ్డగింత.. ఆపై వసూళ్లు
- వ్యవసాయం కలిసిరాక వలస
- నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్లలో బస
- అరెస్టు చేసిన వరంగల్ పోలీసులు

కరీమాబాద్:

ప్యాంట్, షర్టు ధరించిన నలుగురు అమ్మాయిలు ఒక జట్టుగా ఏర్పడ్డారు. ఒకే రకమైన దుస్తులు ధరించారు. వరంగల్ నగరంలో పలు రోడ్ల వెంట ట్రాఫిక్ పోలీసుల తరహాలో వాహనాలు ఆపేస్తున్నారు. ఆపదలో ఉన్న వాళ్లకు సాయం చేయాల్సిందిగా చెబుతూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయం ఎట్టకేలకు వరంగల్ పోలీసులకు తెలియడంతో రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, పాలీ ప్రాంతాలకు చెందిన నలుగురు యువతులు సునీతారాయ్, ప్రీతీరాయ్, డూలీరాయ్, దినేష్‌రాయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ చేయగా పలు ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. రాజస్థాన్‌కు చెందిన దాదాపు ముప్పై మంది యువతులు రైలు మార్గం ద్వారా కాజీపేటకు చేరుకున్నారు. ఇక్కడ నిరుపయోగంగా ఉన్న రైల్వే క్వార్టర్లలో వారు రాత్రి బస చేశారు. అనంతరం నలుగురైదుగురు ఒక జట్టుగా విడిపోయి వరంగల్ శివారులో ఉన్న ప్రధాన రహదారులపై వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. తామంతా రాజస్థాన్‌లో వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారమని, అక్కడ వ్యవసాయంలో నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయని, అందుకే సాయం చేయాలంటూ డబ్బులు అడుగుతున్నట్లు పోలీసుల అదుపులో ఉన్న యువతులు తెలిపారు.

రోడ్డుపై ఆపి.. లేఖ ఇచ్చి..

వరంగల్ ఉర్సు బైపాస్ రోడ్డు గణపతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని రోడ్డుపై వచ్చిపోయే వాహనాదారులు, బాటసారులను ఆపుతున్నారు. హ్యూమన్ రిప్రెసెన్సేషన్ పేరుతో ఉన్న లేఖను అందిస్తున్నారు. అందులో రాంపూర్ గ్రామంలో ఇళ్లు కూలిపోయానని, మానవతా దృక్పథంలో ఆదుకోవాలని రాసి ఉంటుంది. దీనికి స్పందించిన కొందరు వారికి డబ్బులు ఇచ్చారు.

మరింత లోతుగా విచారణ..

నెల రోజుల క్రితం ఉర్సురోడ్డులో హిందీలో మాట్లాడుతున్న యువతులు వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు. కాగా మంగళవారం మరో నలుగురు యువతులు ఇదే పని చేస్తూ పోలీసుల కంటపడటం, మొత్తం 30 మంది వరకు వరంగల్‌కు వచ్చామని చెప్పడంతో పోలీసులు మరింత లోతుగా విచారణ ప్రారంభించారు. కుటుంబ సభ్యులు ఎవరూ లేకుండా 30 మందికి పైగా యువతులు రాజస్థాన్ నుంచి వరంగల్ రావడం, నిరుపయోగంగా ఉన్న క్వార్టర్లలో బస చేస్తున్నామని చెప్పడం, అందరూ ఆధునిక వేషధారణలో ఉండటం అనేక సందేహాలకు తావిస్తోంది. తొలుత వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలని నిర్ణయించారు. అక్కడ లభించే ఆధారాల ద్వారా విచారణలో వేగం పెంచాలని పోలీసు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

బలవంతపు వసూళ్లు చేస్తే కేసులు పెడతాం ఏసీపీ చైతన్యకుమార్

కరీమాబాద్: వాహనదారులు, బాటసారులను ఆపి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కేసు నమోదు చేస్తామని వరంగల్ ఏసీపీ చైతన్యకుమార్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రాజస్థాన్ నుంచి వచ్చిన యువతులు, మహిళలు 29 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అంతకుముందు వారి వివరాలు, ఆధార్ కార్డులు, ఫొటోలు తీసుకున్నారు. అలాగే వారి వద్ద ఉన్న బ్యాగులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ చైతన్యకుమార్ మాట్లాడుతూ రాజస్థాన్, ఢిల్లీ మొదలైన ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి అక్కడ రెండు మూడు రోజులుంటారని, ఇందులో యువతులు కొందరు వైట్ షర్టులు, గ్రే కలర్ ప్యాంటులు వేసుకుని రోడ్డుకు అడ్డంగా ఉంటూ వచ్చేపోయే వాహనదారులను ఆపి బలవంతంగా వసూళ్లు చేస్తుంటారన్నారు. మంగళవారం ఉర్సు బైపాస్ రోడ్ గణపతి ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా రోడ్డు మీద ఇలాగే అడుక్కుంటుంటే వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చినట్లు ఏసీపీ వివరించారు. వారందరినీ వరంగల్ రైల్వే స్టేషన్‌కు తరలించి అక్కడి నుంచి తిరుపతికి వెళాతామంటే పంపించినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా తాము వరదలు వచ్చి అన్నీ కోల్పోయి అడుక్కునేందుకు రాజస్థాన్ నుంచి ఇక్కడికి వచ్చినట్లు రాజస్థానీ మహిళల ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్న పరిమిళ, లాలీ తెలిపారు. కార్యక్రమంలో మిల్స్‌కాలనీ సీఐ పుప్పాల తిరుమల్, ఇంతెజార్‌గంజ్ సీఐ రవికుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ముగ్గురు దుర్మరణం



సరిత(ఫైల్)

సంగెం(పరకాల)/మహబూబాబాద్ రూరల్/రైల్వేగేట్: రైలు నుంచి జారిపడి ఇద్దరు మృతి చెందగా, మరొకరు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని దుర్మరణం పాలయ్యారు. వరంగల్ జీఆర్పీ సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌లోని బుక్కాబజార్‌కు చెందిన ఇమ్మడి సరిత(40) తన భర్త విజయ్‌కుమార్‌తో కలిసి సోమవారం వరంగల్‌కు వచ్చింది. శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలులో ఇంటికి తిరిగి వెళ్తుండగా చింతలపల్లి స్టేషన్ సమీపంలో రైలు డోర్ నుంచి జారిపడి దుర్మరణం చెందింది. అలాగే హన్మకొండ మండల పైడిపల్లి గ్రామానికి చెందిన బండి నర్సయ్య(73) వరంగల్ అండర్ బ్రిడ్జ్ సమీపంలోని రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. ఖమ్మం జిల్లా కచిరాజ్‌గూడెంకు చెందిన ఝల్ది కిశోర్(23) వరంగల్‌కు షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తుండగా కేసముద్రం రైల్వేస్టేషన్ దాటిన తర్వాత డోర్‌లో నుంచి కిందపడి మృతిచెందాడు. కిశోర్ మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు సీఐ వెంకటరత్నం చెప్పారు.

జ్వరంతో ఐదేళ్ల బాలిక మృతి



అప్షిత(ఫైల్)

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): జ్వరంతో ఐదేళ్ల బాలిక మృతిచెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ముల్కలపల్లికి చెందిన తాళ్లపల్లి కుమార్ రజిత దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కూతురు అప్షితకు(5) వారం రోజుల నుంచి జ్వరం రావడంతో వరంగల్‌లోని ఎంజీఎంకు తీసుకెళ్లారు. కాగా చికిత్స పొందుతూ అప్షిత మంగళవారం మృతిచెందింది.

గుడుంబా మానేస్తే ఉపాధి కల్పిస్తాం

- వరంగల్ డివిజన్ ఎక్సైజ్ కమిషనర్ సురేష్
- 400 కిలోల బెల్లం స్వాధీనం
- 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న బెల్లం, పటిక

మహాముత్తారం(మంథని): మారుమూల పల్లెల్లో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న గుడుంబా మహమ్మారిని తరిమేస్తే ఉపాధి కల్పిస్తామని వరంగల్ డివిజన్ ఎక్సైజ్ కమిషనర్ సురేష్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికారులతో కలిసి మండలంలోని పెగడపల్లి, ప్రేమ్‌నగర్, మామిడిగూడెం గ్రామాల్లో దాడులు నిర్వహించి 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అదేవిధంగా 400 కేజీల బెల్లంతోపాటు 50 కేజీల ఆలంను స్వాధీనం చేసుకొని సీజ్‌చేశారు. నాలుగు కేసులు నమోదుచేసి ఒకరిని తహసీల్దార్ ముక్తార్‌పాషా ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. అనంతరం పెగడపల్లిలో గుడుంబా విక్రేతలతో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గుడుంబా విక్రయించినట్లయితే వారి వివరాలు సేకరించి వారికి రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వ పథకాలను నిలిపివేసేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో భూపాలపల్లి ఎక్సైజ్ ఈఎస్ శశిధర్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్‌సీ శ్రీనివాస్‌రావు, భూపాలపల్లి డీటీఎఫ్ సీఎల్ నర్సింహారెడ్డి, సీఎల్‌టీ శ్రీనివాస్‌రావు, ఎస్సైలు రాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ మృతి

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో ఉరి వేసుకొని మెట్టుపల్లి గ్రామానికి చెందిన కోమురోజు మౌనిక (25) అనే మహిళ మృతిచెందింది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మౌనికకు అదే గ్రామానికి చెందిన రాజుతో ఏడాది క్రితం వివాహమైంది. కాగా మౌనికి ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడం, దానికి తోడు కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో మనస్తాపం చెందిన మౌనిక సోమవారం రాత్రి ఇంట్లో ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకుంది. మృతురాలి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా రాజు తెలిపారు.

సంక్షిప్తం

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి



కుమారస్వామి(ఫైల్)

ఖానాపురం(నర్సంపేట): చెట్టు పైనుంచి పడి ఓ వికలాంగ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన వరంగల్ రూరల్‌జిల్లా ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలి పిన ప్రకారం ఖానాపురం గ్రామ శివారు పెద్దమ్మగడ్డకు చెందిన దివ్యాంగుడు మొలుగూరి కుమారస్వామి(45) ఇంటి సమీపంలోని ఓ చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుడ్డెల గురుస్వామి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మృతి

గోవిందరావుపేట(ములుగు): గోవిందరావుపేటలో జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామచంద్రపు ఈశ్వర్(13) చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం గోవిందరావుపేటలోని జాతీయరహదారి పక్కనే కోతులు రెండు వర్గాలుగా ఏర్పడి కొట్టుకుంటున్న క్రమంలో అదే ప్రాంతంలో ఉన్న ఈశ్వర్ భయపడి వాటి నుంచి తప్పించుకునేందుకు అకస్మాత్తుగా రోడ్డు పైకి వెళ్లడంతో రోడ్డుపై వెళ్తున్న మోటర్‌సైకిల్‌ను బలంగా ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలవడంతో అతడిని ముందుగా వరంగల్‌కు తరలించారు. వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు.

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

కాళేశ్వరం(మంథని): మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకా చింతలపల్లి వద్ద తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం అప్పాజీపేటకు చెందిన జాడీ వెంకటేష్(40)ని మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. సిరొంచ సీఐ సూపే తెలిపిన ప్రకారం మృతుడు వెంకటేష్ సిరొంచలోని బంధువుల ఇంటికి వెళ్లి కాలినడకన కాళేశ్వరం వైపునకు వస్తుండగా చింతలపల్లి శివారులో గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో వెంకటేష్ తల నుజ్జునుజ్జయి అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నోటీసులు అందుకున్న డీసీసీబీ డైరెక్టర్లు

పాలకమండలి రద్దయినట్లేనా.?

హన్మకొండ: వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ జారీ చేసిన నోటీసులు పాలకవర్గ సభ్యులకు చేరాయి. నోటీసులు జారీ చేసి వారం రోజులు గడుస్తున్నందునా డీసీసీబీ పాలకవర్గం రద్దయినట్లు భావించాలా లేదా అనే సందేహంలో అధికారులున్నారు. నోటీసులు జారీ చేసి వారం రోజులు గడుస్తున్నా, చైర్మన్‌తో పాటు పాలకమండలి సభ్యులకు మంగళవారం నోటీసులు అందాయి. దీంతో పాలకమండలి సభ్యులకు నోటీసులు అందిన తేదీని పరిగణలోకి తీసుకోవాలా..? సహకార శాఖ కమిషనర్ నోటీసులు జారీ చేసిన తేదీని పరిగణలోకి తీసుకోవాలా..? అనే సందేహంలో డీసీసీబీ అధికార వర్గాలున్నాయి.

పోస్టుకార్డుపై సమస్య రాసి పంపిస్తే పరిష్కరిస్తాం

సీజీఆర్ఎఫ్ ఉత్తర తెలంగాణ చైర్మన్ కందుల కృష్ణయ్య



మాట్లాడుతున్న సీజీఆర్ఎఫ్ చైర్మన్ కందుల కృష్ణయ్య

దుగ్గొండి(నర్సంపేట): విద్యుత్ సమస్యలు ఉంటే పోస్టుకార్డుపై సమస్యతో పాటు వినియోగదారుడి ఫోన్ నంబర్ రాసి పంపిస్తే వారికి ఫోన్ చేసి సమస్యను తెలుసుకుని పరిష్కరిస్తామని తెలంగాణ ఉత్తర విద్యుత్‌సంస్థ, విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్మన్ కందుల కృష్ణయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావిలోని కనిష్క ఫంక్షన్‌హాల్‌లో దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట మండలాల వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన వినియోగదారులు సమస్యలను ఏకరువు పెట్టారు. మినరల్ వాటర్‌ప్లాంట్లకు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని మందపల్లి సర్పంచ్ లింగాల రమేష్, తొగర్రాయి ఎంపీటీసీ లావుడ్యా లలితశ్రీనివాస్ ఫిర్యాదు చేయగా, మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇనుప కరెంట్ స్తంభాలు ఉండటం వల్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే వాటిని తొలగించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బుసాని రమేష్ వేదిక దృష్టికి తీసుకువచ్చారు. పలు మండలాల నుంచి వచ్చిన వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, కరీంనగర్ పాత జిల్లాల పరిధిలో నూతనంగా ఏర్పడిన 10 జిల్లాల పరిధిలో పరిష్కార వేదిక పనిచేస్తుందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలున్నా పోస్టుకార్డుపై తమ సమస్యను రాసి హన్మకొండ నక్కలగుట్టలో గల తమ కార్యాలయానికి పంపాలన్నారు. నేరుగా తన ఫోన్ నంబర్ 9440811299లో సంప్రదించి అయినా సమస్యలు చెప్పవచ్చన్నారు. వేదికలో ఉన్నతాధికారులు చరణ్‌దాస్, ఈశ్వరయ్య, ఆనందరావు, అనిలకుమార్‌రెడ్డి, నర్సంపేట ట్రాన్స్‌కో డీఈ విజయ్, ఏడీఈ కస్తు రాజు, దుగ్గొండి, నర్సంపేట, నల్లబెల్లి ఏఈలు శ్రీధర్, శ్రీనివాస్, నర్సింహులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార అవకాశాలు

సీఐటీడీ డిప్యూటీ డైరెక్టర్ సనత్‌కుమార్



మాట్లాడుతున్న సనత్‌కుమార్

న్యూశాయంపేట: ప్రభుత్వ రంగంలో మినీ మేజర్ ప్రాజెక్టులు చేయుటకు ఇంజనీరింగ్ విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థుల్లో నైపుణ్యతను అభివృద్ధి పరిచేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉంచామని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.సనత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఖిలావరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి విద్యాసంస్థల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం-ఉత్పత్తి అనే అంశంపై ఒకరోజు సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈ సంస్థల ఆధ్వర్యంలో ఇచ్చే శిక్షణలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ, మిషన్స్, ఆటోమేషన్, పిఎల్‌సి, మెకట్రానిక్స్ అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాగ్దేవి ఇంజనీరింగ్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కే.ప్రకాశ్, డాక్టర్ ప్రసాదరావు, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ ఎస్ఎస్‌వీఎన్ శర్మ, కన్వీనర్ రాజు, ప్లేస్‌మెంట్ అధికారి బర్కత్, అధ్యాపకులు రాజేష్‌న్, గోపాల్, హరికృష్ణ, హెచ్‌ఓడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు 'వన్ స్టాప్ సెంటర్'

కాజీపేట అర్బన్: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసేందుకు మేమున్నామంటూ ప్రభుత్వం భరోసానందించి ఇప్పటికే షీటీంలను, 181 సేవలను అందిస్తుంది. రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ మరో అడుగు ముందుకేసి వినూత్నంగా అన్ని సేవలను ఒకేచోట అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతుంది.

సెప్టెంబర్‌లో ప్రారంభం..

గృహ హింసా, లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ప్రమాదాల బారిన పడిన మహిళలకు విద్యా, వైద్యం, పునరావాసం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను రూపొందించి సెప్టెంబర్ నుంచి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చొరవ చూపుతున్నారు. ప్రస్తుతం వరకట్న వేధింపులకు, గృహహింసా, భార్యభర్తల మధ్య సమన్వయ లోపంతో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ మహిళా పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. సర్వోదయ స్వచ్ఛంద సంస్థ కుటుంబాలను విచ్ఛిన్నం కాకుండా భార్యభర్తలకు కౌన్సెలింగ్ అందిస్తున్నారు. మహిళల సమస్యలను పరిష్కరిస్తున్న స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.



న్యూస్ బాక్స్

విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

మడికొండ: విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ అర్బన్ జిల్లా విశ్వబ్రాహ్మణుల సంఘం కన్వీనర్ చొల్లేటి కృష్ణమాచారి కోరారు. మంగళవారం కాజీపేట మండలంలోని మడికొండలో 33, 34, 53, 52 డివిజన్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కాజీపేట మండల అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలను అదుకుంటున్నట్లుగానే విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా 33వ డివిజన్ అధ్యక్షుడిగా కడార్ల దుర్గారావు, 34వ డివిజన్ అధ్యక్షుడిగా కడార్ల పూర్ణచందర్లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు వీణవంక సదానందం, వీరన్న, సత్యనారాయణ, కృష్ణమూర్తి, కడార్ల సతీష్‌కుమార్, తాటికొండ శ్రీనివాసు, రమేష్ (విరాజ్), నరేందర్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

కాజీపేట: వినాయక చవితిని పురస్కరించుకుని నవరాత్రోత్సవాలు జరుపుకునే భక్తులు మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేసుకుని పూజించాలని తెలంగాణ జాగృతి సంస్థ అర్బన్ కన్వీనర్ సూత్రపు అభిషేక్ పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాల వాడకం వల్ల కలిగే సత్ఫలితాలపై షార్ట్‌ఫిల్మ్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, కె.మహేశ్‌చంద్ర, మణిదీప్, వినయ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



హసన్‌పర్తి: కిట్స్ క్రాస్ నుంచి ముచ్చర్ల క్రాస్ వరకు సెంట్రల్‌లైటింగ్ సిస్టం ఏర్పాటుచేయాలి. రాత్రి వేళ ఈ ప్రాంతంలో చీకటి అలుముకుని ఉంటుంది. ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు.

- సంద్రు అమర్, స్థానికుడు

ప్రమాదాలు జరుగుతున్నాయి



హసన్‌పర్తి: కిట్స్ క్రాస్ నుంచి పరకాల వైపు వెళ్లే మార్గంలో వీధిదీపాలు లేవు. దీంతో రాత్రి వేళ ఇక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనచోదకులు గాయాలపాలై ఆస్పత్రిలో చేరుతున్నారు.

- పుల్లా దుర్గారాం, దేవస్థాన మాజీ ధర్మకర్త

సమాజసేవలో మేటి

- ఆదర్శంగా నిలుస్తున్న మాజీ సైనికాధికారి జగదీశ్వర్‌రావు
- పుస్తక రచనలోనూ రాణింపు
- పలు అవార్డులు ఆయన సొంతం

కాజీపేట రూరల్:

సమాజసేవలో రిటైర్డ్ ఇండియన్ ఏయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ జీ.జె.రావు ఆదర్శవంతంగా నిలిచి అందరి మన్ననలు పొందుతున్నాడు. కాజీపేటకు చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ గుర్రపు వెంకటరాజం, అమృతమ్మలకు ముగ్గురు కుమారుల సంతానం. వీరిలో రెండో కుమారుడు జగదీశ్వర్‌రావు 1970లో ఇండియన్ ఏయిర్ ఫో ర్స్‌లో బెంగళూర్‌లో ఇన్‌స్ట్రుమెంట్ టెక్నీషియన్‌గా చేరాడు. 40 ఏళ్ల సర్వీస్‌లో తన సేవలు అందించి 2016లో రిటైర్డ్ అయ్యాడు. 1999లో భారత్, పాకిస్తాన్‌కు మధ్య జరిగిన కార్గిల్‌వార్ లో మొదటి నుంచి చివరివరకు పనిచేశాడు. విమానాలను కార్గిల్ యుద్ధ రంగంలోకి పంపే బాధ్యతతో పాటు బేస్ సెక్యూరిటీగా పనిచేశాడు.

అవార్డులు..
2010లో ఛీఫ్ ఆఫ్ ఏయిర్ స్టాఫ్ అవార్డు, 2002 లో ఏయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ ట్రైనింగ్ కమాండ్ స్టాఫ్ వెస్టన్ అవార్డు, రాజస్థాన్ ఎడారి ఫెస్టివల్‌లో పాల్గొని అవార్డు తీసుకున్నాడు.

రాసిన పుస్తకం..
2015లో రిటైర్డ్ ఏయిర్ క్యాప్టెన్ జీజె.రావు 49 పేజీలతో కూడిన రైతులు, విద్యార్థుల ఆత్మహత్యల నివారణ కోసం ఒక పుస్తకం రాశాడు. తాను రాసిన పుస్తకాన్ని 2015 సెప్టెంబర్ 3న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశాడు. తాను రాసిన పుస్తకాన్ని ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా 2015 సెప్టెంబర్ 10న తెలంగాణ రాష్ట్రానికి అంకితం చేశాడు.

ర్యాంకులు.. మిలటరీలో పైలెట్ ఆఫీసర్, ఫ్లయింగ్ ఆఫీసర్, ఫ్లెట్ లెఫ్టినెంట్, స్కాడ్రాన్ లీడర్, వింగ్ కమాండర్, గ్రూప్ కెప్టెన్

పదవులు.. మిలటరీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏయిర్ ఫోర్స్ స్కూల్, ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్ ఎగ్జామినేషన్ బోర్డు, సెక్యూరిటీ అండ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, పీఆర్ఓ, ఎడిటర్, రచయిత, కౌన్సిలర్ అండ్ వెల్ఫేర్ ఆఫీసర్.



జీ.జె.రావు రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్(ఫైల్)

దేశసేవకు యువత కదిలిరావాలి



దేశసేవలో యువత ముందువరుసలో ఉండాలి. సమాజంలో మిలటరీ వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. మాతృభూమిపై ప్రేమ పెరుగుతుంది. ప్రస్తుతం ఇజ్రాయిల్ ప్రధానమంత్రి కొడుకు, బ్రిటన్ రాజవంశం నుంచి తరచుగా మిలటరీలో సేవలు అందిస్తున్నాడు. మన భారతదేశం నుంచి కూడా పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు మిలటరీ సేవలోకి రావాలి. ప్రతి ఏటా పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా నగదును, ఇతర సేవా కార్యక్రమాలను చేయడానికి కృషి చేస్తున్నాను. బంగారు తెలంగాణ కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను.

- జీ.జే. రావు, రిటైర్డ్ మిలటరీ గ్రూప్ కెప్టెన్

ఆటల్లో గెలుపోటములు సహజం

కాజీపేట అర్బన్: ఆటల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుని ముందుకుసాగాలని హన్మకొండ ఏసీపీ మురళీధర్‌రావు తెలిపారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన కమిషనరేట్ కప్ క్రికెట్ పోటీలను ఏసీపీ మురళీధర్‌రావు ప్రారంభించారు. సుబేదారి పరిధిలో ఎనిమిది టీంలు పాల్గొన్న క్రీడాకారులను ఏసీపీ పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించాడు. కార్యక్రమంలో సుబేదారి ఇన్‌స్పెక్టర్ అనుముల శ్రీనివాస్, ఎస్సైలు సతీష్, మహేందర్ పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఏసీపీ మురళీధర్‌రావు

ఎస్సీ వర్గీకరణ వద్దు

హసన్‌పర్తి: ఎస్సీ వర్గీకరణ వద్దు అని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు పోతరాజు లక్ష్మీనారాయణ అన్నారు. మాల మహానాడు సమావేశం హసన్‌పర్తి మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ తమ లబ్ధికోసం ఎస్సీ వర్గీకరణ చేస్తామని లేనిపోని హామీలు ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాలమహానాడు నాయకులు పప్పు గణపతి, బిక్షపతి, పోతురాజు మల్లేష్, ప్రభాకర్, కనకం యాదగిరి, కొమ్మాలు, ప్రసాద్, సత్యనారాయణ, బాబు పాల్గొన్నారు.

ఘనంగా హీరో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

హన్మకొండ చౌరస్తా: సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం హన్మకొండలోని అమృత థియేటర్‌లో ఘనంగా జరిగాయి. శ్రీఅంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో థియేటర్ యజమాని ఎ.రవీందర్‌రావు పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ మోహన్ రావు, అభిమానులు చీకటి సాంబయ్య, పల్లెబోయిన రమేష్, గోనెల సాగర్, సంగరబోయిన శ్రీకాంత్, అజయ్, అంబాటి శివ, మొగిలి, బాచి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరసన

విద్యారణ్యపురి: ఏడవ వేతన స్కేలు అమలులో ప్రభుత్వం జాప్యం చేయటాన్ని నిరసిస్తూ టీజీసీటీఏ, ఆర్‌సీటీఏ ఆధ్వర్యంలో మంగళవారం హన్మకొండలోని కేడీసీలో అధ్యాపకులు ఆయా సంఘాల బాధ్యులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జీసీజీటీఏ జిల్లా బాధ్యులు బాలయ్య, వాసం శ్రీనివాస్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్‌వీఎన్‌చారి, ఆర్‌సీటీఏ నాయకులు పులి సారంగపాణి, అధ్యాపకులు మల్లారెడ్డి, జగన్, సత్యనారాయణరావు, రాంభాస్కర్, రజనీలత, సోమయ్య, మల్లయ్య, చిన్నా, ఆయోశా పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా మహిళా కార్యదర్శిగా పద్మశ్రీ



విద్యారణ్యపురి: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ టీఎస్) అర్బన్ జిల్లా మహిళా కార్యదర్శిగా హన్మకొండకు చెందిన పిన్నింటి పద్మశ్రీ నియమాకమయ్యారు. ఖిలా వరంగల్ మండలం మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న పద్మశ్రీ ఆ మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి పద్మశ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

చెత్తబుట్టల పంపిణీ

కాజీపేట: గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం బాబుక్యాంపులో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధరమ్‌సింగ్ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుండేటి గోపి, సదానందం, ఆనందం, కాలనీపెద్దలు పాల్గొన్నారు.

నయీంనగర్‌లో..
నయీంనగర్: హన్మకొండ 46వ డివిజన్‌లోని హన్మంతరావు నగర్‌లో మంగళవారం కాలనీ అధ్యక్షుడు నల్ల ప్రభాకర్ కాలనీవాసులకు చెత్తా డబ్బీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు ప్రదీప్, గూడూరు సత్యనారాయణ రెడ్డి, నల్ల కిరణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

కేయూ క్యాంపస్: కేయూలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం మంగళవారం కూడా కొనసాగింది. మైక్రోబయాలజీ, ఇంగ్లిష్ విభాగం, ప్రధాన రోడ్డుకు ఇరువైపుల పిచ్చి చెట్లను తొలగించారు. కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఎస్.జ్యోతి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం
ఆగస్టు | 23 | 2017
సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు –15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం–200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్ఠం (రూ.)	కనిష్ఠం (రూ)
ఆర్ఎన్ఆర్	1800	1800
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1521	1412
పల్లికాయ	4150	2700
జనుములు	3012	3012
కందులు కొత్తవి	4242	3002
పెసర్లు	4825	2500
అలుచందలు(నల్లవి)	5200	5200
శనిగలు	6112	5912
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5200	4800
పసుపు(క్వింటాల్)		
కాడి	7270	6270
గోల	6880	6380
మిర్చి(క్వింటాల్)		
తేజ	5300	2000
వండర్‌హాట్	2500	1200
తాలు	1100	500

పాడి-పంట



పత్తి పంటను పరిశీలిస్తున్న సీనియర్ శాస్త్రవేత్త ఉమారెడ్డి



తేమ ఎక్కువకావడంతో వడలుతున్న పత్తి

వడలుతున్న పత్తి

- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, సీనియర్ శాస్త్రవేత్త రావుల ఉమారెడ్డి సూచనలు

హన్మకొండ: మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, మొక్క జొన్న, వరి, అపరాలు వంటి పంటలకు చాలా మేలు జరిగింద ని, అక్కడక్కడ బరువైన నేలల్లో పత్తి వడలిపోతుందని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, సీని యర్ శాస్త్రవేత్త రావుల ఉమారెడ్డి తెలిపారు. నల్ల రేగడి నేలల్లో నీరు వెళ్లే సౌకర్యం లేక పోవడంతో నేలల్లో తేమ అధికంగా ఉండి గాలి ప్రసరణ లేక పోషకాల లభ్యత కొరవడడం వంటి సమస్యలతో తాత్కాలికంగా పత్తి వడలిపోతున్నట్లు కనిపిస్తుందని వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయన పలు పత్తి చేనులను పరిశీలించారు. వర్షాలు తగ్గి నేలఆరిన వెంటనే పత్తి మామూలు స్థితికి చేరుకుంటుందని తెలిపా రు. దీనిని తెగులుగా భావించవద్దని రైతులకు సూచించారు. రైతులు తెగులుగా భావించి క్రిమీ సంహారక మందులు పిచికారీ చేస్తున్నారని తెలి పారు. ఇది తేమకు సంబంధించిన సమస్య కాబట్టి ఎండ వచ్చే వరకు ఆగితే సరిపోతుందని తెలిపారు.

మొక్క బలహీన పడకుండా ఉండేందుకు లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19, 3 గ్రాముల ఆగ్రోమిన్ మాక్స్, 1 గ్రాం కార్బండిజం కలిపి మొక్కలపై పిచికారీ చేయాలని సూచించారు. పత్తి మొక్కలు వడలితే లీటర్ నీటికి 1 గ్రాము కార్బండిజం కలిని మొక్క మొదట్లో పోస్తే సరిపోతుందని వివరించారు.

పత్తిలో పిండినల్లి ఆశిస్తే లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్ల ప్రొఫెనోఫాస్, 15 లీటర్ల నీటిలో 5 గ్రాముల సబ్బుపొడి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. తామర పురుగు, పేను బంక వంటి రసం పీల్చే పురుగుల నివారణకు లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ల ఫిప్రోనిన్, లేదా 1.5 గ్రాముల ఎసిఫేట్ మందును, పచ్చదోమ ఉధృతి అధికంగా ఉంటే ఎకరానికి 800 గ్రాముల ఫ్లోనికావిడ్‌ను పిచికారీ చేయాలని వివరించారు. గులాబీ రంగు పురుగు ఉధృతి ఎక్కువగా లేదని అనవసరంగా క్రిమి సంహారక మందులు పిచికారీ చేయొద్దని రైతులకు సూచించారు. దీనికి బదులుగా వేపనూనే 5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్ రావు

ధర్మసాగర్(స్టేషన్‌ఘన్‌పూర్): వర్షపునీటిని పత్తి చేనుల్లో నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్ రావు అన్నారు. ధర్మసాగర్ మండలం దేవునూరు, సోమదేవరపల్లి గ్రామాల్లో తెగులు సోకిన పత్తి పంటలను మంగళవారం వ్యవసాయశాఖ జేడీఏ ఉషాదయాళ్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షపు నీరు పత్తి చేనుల్లో నిల్వ ఉండటం వల్లే ఎండు తెగులు వంటి లక్షణాలు కలిగిన తెగులు సోకినట్లు ఆయన పేర్కొన్నారు. నష్ట నివారణ చర్యలుగా ఈ లక్షణాలు కలిగిన చేనులో పై మందుగా పాలీఫిడ్ 1 లీటర్‌కు 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కింది మందుగా కాపర్ ఆక్సిక్లోరైడ్ ఒక లీటర్‌కు మూడు గ్రాములు లేదా కార్బండిజమ్‌ను వేర్లవద్ద తడిసే విధంగా వేయాలన్నారు.కార్యక్రమంలో ఏడీ కృష్ణారెడ్డి, ఎఒ ఎల్.పద్మ, రైతులు పాల్గొన్నారు.



సోమదేవరపల్లిలో తెగులు సోకిన పత్తిని పరిశీలిస్తున్న అధికారులు

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు / వరంగల్ వాతావరణం
వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
35.6/24.8
34.6/25.0

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

W

సాక్షి TV (SAKSHI TV)


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 అర్జు
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

'ఎడ్యుకేషనల్ స్టాటస్ ఆఫ్ ట్రైబల్ గర్ల్స్ ఇన్ ఇండియా' పుస్తకావిష్కరణ

కేయూ క్యాంపస్: హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మంగళవారం కేయూ పోస్ట్ డాక్టరల్ ఫెల్లో డాక్టర్ భూక్య శ్రీనివాస్‌నాయక్ రచించిన ఎడ్యుకేషనల్ స్టాటస్ ఆఫ్ ట్రైబల్ గర్ల్స్ ఇన్ ఇండియా అనే పుస్తకాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ టి.పాపిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళల విద్యా శాతం తక్కువగా ఉందన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీ వీసీ కె.సీతారామారావు మాట్లాడుతూ దేశంలో గిరిజన అమ్మాయిలు విద్యలో వెనకబడటానికి ఆర్థిక, సామాజిక సమస్యలే కారణమని చెప్పారు. పుస్తకావిష్కరణలో అంబేద్కర్ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.వెంకటయ్య, బాధ్యులు పరిటాల సుబ్బారావు, డాక్టర్ బి.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. నెక్కొండ మండలం మడిపెల్లి తండాకు చెందిన భూక్య శ్రీనివాస్‌ది వ్యవసాయ కుటుంబం. తండ్రి సేజ్యా, తల్లి జానకి ప్రోత్సాహంతో శ్రీనివాస్ ఉన్నత విద్యను పూర్తిచేశాడు. ప్రస్తుతం శ్రీనివాస్ కేయూలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పోస్ట్ డాక్టరల్ ఫెల్లోషిప్ చేస్తున్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

- నిట్ ప్రొఫెసర్ రాంచంద్రయ్య



మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాంచంద్రయ్య

కాజీపేట అర్బన్: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని వరంగల్ నిట్ ప్రొఫెసర్ ఎ.రాంచంద్రయ్య తెలిపారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ ఆవరణలో రాష్ట్ర వ్యాప్త గిరిజన వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీపై అవగాహన కల్పించారు. నానో టెక్నాలజీ, క్లోనింగ్ విధానం, సంపూర్ణ సూర్య గ్రహణం ఏవిధంగా ఏర్పడుతాయో ఆయన వివరించారు. రిసోర్స్‌పర్సన్ చక్రధర్, డైట్ శిక్షణా కేంద్రం అధ్యాపకులు కేశవ్‌రావు, సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్లు శ్యాంసుందర్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, సురేష్‌బాబు, మాధవి పాల్గొన్నారు.

మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాలి

వరంగల్ రూరల్: హరితహారంలో నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ చేయాలని పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హరితహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా అర్బన్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆమ్రపాలి మాట్లాడుతూ జిల్లాలో రహదారులు, రైల్వే ట్రాక్‌లకు ఇరువైపులా ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. స్మృతి వనం ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేస్తున్నామని ఆమ్రపాలి తెలిపారు. రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 98 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. కోటి పది లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అక్బర్, వరంగల్ రూరల్ జిల్లా అటవీశాఖాధికారి కె.పురుషోత్తం, రూరల్ డీఆర్‌డీఏ వై.శేఖర్‌రెడ్డి, వరంగల్ అర్బన్ జిల్లా అటవీశాఖాధికారి అనన్య తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి

పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగాల యిర్మియా

భీమదేవరపల్లి: వరంగల్ అర్బన్ జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు, అందులో భాగంగానే అన్ని మండలాల్లో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సంగాల యిర్మియా అన్నారు. మండలంలోని ములకనూర్‌లో వైఎస్సార్‌సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా యిర్మియా మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేశాడన్నారు. కానీ నేటి ప్రభుత్వం ఆ పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరచడం లేదని విమర్శించారు. మండలంలోని 16 గ్రామాల్లో త్వరలో నూతన కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలతోపాటు యువజన, మహిళ, రైతు తదితర కమిటీలను నియమించనున్నట్లు వెల్లడించారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు యిర్మియా

వైద్య శిబిరాలను నిర్వహించాలి

గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని యిర్మియా డిమాండ్‌చేశారు. గ్రామాల్లో అనేక మంది పేదవారు వివిధ వ్యాధుల బారిన పడి ఆస్పత్రులకు వెళ్లే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రాంత రైతులకు సాగునీటి కోసం ప్రభుత్వం దేవాదుల ఉత్తర కాల్వ ద్వారా చెరువులను నింపాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు వనపర్తి రమేషాచారి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జన్ను విల్సన్ రాబర్ట్, నెమలిపురం రఘు, యువజన సంఘం నాయకులు సుకుమార్, వీరన్న, సుధీర్, ప్రదీప్, అజయ్ తదితరులున్నారు.

ఆర్టీఏ సేవలకు ఆధార్ తప్పనిసరి

డీటీసీ శివలింగయ్య

ఖిలా వరంగల్: రవాణాశాఖలో అందే సేవలకు ప్రభుత్వం ఆధార్, మొబైల్ నంబర్‌ను అనుసంధానం తప్పనిసరి చేసిందని వరంగల్ ఉప రవాణాశాఖ కమిషనర్(డీటీసీ) శివలింగయ్య తెలిపారు. మంగళవారం వరంగల్ ఉప రవాణాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణాశాఖ ద్వారా అందే ప్రతి సేవకు ఆధార్, మొబైల్ నంబర్ తప్పనిసరి చేసిందని చెప్పారు. ఇప్పటికే వాహనదారులకు ఆన్‌లైన్ ద్వారా నగదు రహిత సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న శివలింగయ్య

ఆధార్, మొబైల్ నంబర్ ఒకే వ్యక్తి పేరుమీద ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. ఇంటర్‌నెట్ సెంటర్, మీసేవా, ఈసేవతోపాటు ఆర్టీఏ కార్యాలయానికి ఆధార్, మొబైల్ నంబర్‌ను వెంట తెచ్చుకోవాలన్నారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలని ఆయన కోరారు. సమావేశంలో ఏఓ వరలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటుచేయాలి

- ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతారాం

హన్మకొండ అర్బన్: ప్రతి జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పెన్షనర్లకు ఉచిత ఓపీ, వైద్య పరీక్షలు అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ తూపురాణి సీతారాం డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ టీచర్స్‌కాలనీ ఫేజ్–2లో అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. యూనిట్ అధ్యక్షులు రాంచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీతారాం మాట్లాడారు. పదో పీఆర్సీ సిఫారసుల మేరకు అడిషనల్ క్వాంటమ్‌ పెన్షన్ 70 సంవత్సరాల నుంచి అందజేయాలని, తెలంగాణ ఇన్సెంటివ్ ఇవ్వాలని, సీనియర్ సిటిజన్లకు బస్ పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డీటీఓలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్య తీసుకోవాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. శంకర్‌రావు, ప్రభాకర్, జనార్దన్, నరేందర్, దయాకర్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు తీరనున్న ధాన్యం నిల్వ కష్టాలు



నిర్మాణం పూర్తయిన గోదాం

ధర్మసాగర్(స్టేషన్ ఘన్‌పూర్): ఆరుగాలం పండించిన పంట చేతికంది వచ్చే నాటికి మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించక, పంట నిల్వ చేసే మార్గంలేక విధిలేని పరిస్థితుల్లో గిట్టుబాటు కాకపోయినా ధాన్యం అమ్మి నష్టాలపాలయిన స్థానిక రైతుల కష్టాలు తీరనున్నాయి. ధర్మసాగర్ కస్తూర్బా పాఠశాల సమీపంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల నిధులతో చేపట్టిన ధాన్యం నిల్వ గోదాము నిర్మాణ పనులకు గత సంవత్సరం మార్చి నెలలో స్థానిక ఎమ్మెల్యే టి.రాజయ్య శంకుస్థాపన చేసారు. కాగా 5,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఈ ధాన్యం నిల్వ గోదాము కాంపౌండ్ వాల్ నిర్మాణం మినహా, గోదాం నిర్మాణం పూర్తయింది. దీంతో ఈ సంవత్సరం నుంచే ఈ గోదాం రైతులకు అందుబాటులోకి రానుంది. రైతులు ఈ గోదాంలో ధాన్యాన్ని ఉచితంగా నిల్వ చేసుకునే సౌకర్యం ఉంటుంది. రైతులు గోదాములో నిల్వచేసిన ధాన్యంలో అప్పటి మార్కెట్ రేటులో 75 శాతం వరకు ముందస్తుగా డబ్బులు తీసుకునే వెసులుబాటు సైతం ఉంది. కాగా నియమిత కాలం తరువాత కూడా రైతులు తాము నిల్వ చేసిన ధాన్యాన్ని అమ్ముకుండా, గోదాములోనే నిల్వ చేసిన సందర్భాల్లో మాత్రమే రైతుల నుంచి నామమాత్రపు చార్జీలను వసూలు చేస్తారు. ఈ గోదాం నిర్మాణం పూర్తికావడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్‌లో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న జీడీఎస్ ఉద్యోగులు



హన్మకొండలోని పోస్టల్ డివిజన్ కార్యాలయం వద్ద..

జీడీఎస్ ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

ఖిలా వరంగల్/హన్మకొండ: కేంద్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీడీఎస్ ఉద్యోగులు మంగళవారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన వ్యక్తంచేశారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్ వద్ద గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో వరంగల్ డివిజన్ అధ్యక్షుడు ఖాదర్ హుస్సేన్, కార్యదర్శి ఎ.రవీందర్, సహాయ కార్యదర్శి యాదగిరి, సభ్యులు డి.ప్రశాంత్, రాము, టి.సత్యనాథ్, నర్సింహరాజు, ఇస్మాయిల్, జాహంగీర్, సుదర్శన్, ఎండీ.పాషా, తదితరులు పాల్గొన్నారు. హన్మకొండలోని పోస్టల్ డివిజన్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో సంఘం హన్మకొండ డివిజన్ కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, తపాల శాఖ.. గ్రామీణ తపాల ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయించుకుంటోందని ఆందోళన వ్యక్తంచేశారు. తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

కళ

వావ్.రాజ్‌నాయక్

రచయిత, గాయకుడిగా రాణిస్తున్న గిరిపుత్రుడు

- సామాజిక చైతన్యంపై ఆల్బమ్స్
- తెలంగాణ ఉద్యమంలోనూ గళం విప్పిన రాజ్



రికార్డు సెంటర్‌లో పాట పాడుతున్న రాజ్‌నాయక్

కళలు, కళాకారులకు పుట్టినిల్లుగా విరాజిల్లుతున్న చిట్యాల మండలంలో మరో గిరిపుత్రుడు వికసిస్తున్నాడు. ఆయన పాట విన్న వారెవరైనా సరే.. వావ్ అనాల్సిందే.. భక్తిపాటలతో మొదలైన ఆయన స్వర ప్రస్థానం.. సామాజిక చైతన్యం వైపు అడుగులు వేసింది. ఇందుకు ఎన్నో ఆల్బమ్స్ కూడా రూపొందించాడు. సుమధుర స్వరాలతో పల్లెను పరవశింపజేస్తున్న అందుకుతండాకు చెందిన కళాకారుడు బానోత్ రాజ్‌నాయక్‌పై 'సాక్షి' ప్రత్యేక కథనం..

– చిట్యాల (భూపాలపల్లి)

చిట్యాల మండలంలోని అందుకుతండాకు చెందిన బానోత్ రాజ్‌నాయక్ తన పాటల మాధుర్యంతో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. పదేళ్లుగా భక్తిపాటలతో పాటు జానపద గేయాలు, స్వీట్‌హార్ట్ సినిమాకు పాట రాసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నాడు.

కుటుంబనేపథ్యం

అందుగుతండా గ్రామానికి చెందిన బానోత్ ఈరమ్మ–వాల్యానాయక్ దంపతులకు ముగ్గురు కుమారులు. అందులో చిన్న వాడైన రాజ్‌నాయక్ తండాలో 7వ తరగతి వరకు చదువుకున్నాడు. విద్యార్థి దశ నుంచి పాటలు రాయడం, పాడడంపై ఆసక్తిని పెంచుకున్నాడు. పల్లె పదాలను తనదైన శైలీలో రాస్తూ కళాకారుడిగా రాణిస్తున్నాడు.


భక్తి పాటలతో...

రాజ్‌నాయక్ భక్తిపాటలతో పాడడం ప్రారంభించాడు. 'ఎందున్నావో బ్రహ్మయ్యా.. నన్నెందుకు పుట్టించినవయ్యా..' అనే పాట ఎంతో మందిని ఆకట్టుకుంది. అలాగే 'వెంకన్న.. వెంకన్న.. ఏడు కొండలవాడా..' అనే పాట ఆయనకు మంచి గుర్తింపు తెచ్చింది. ఇలా 20 భక్తిపాటలను తన స్వంత డబ్బులతో రెండు ఆల్బమ్స్ చేయించాడు. సినీ ఇండస్ట్రీస్‌లో రెండేళ్లు పని చేశాడు. అలాగే ఆకాష్ హీరోగా నటించిన క 'స్వీట్ హార్ట్' సినిమాలో 'ఆమె పుట్టిన తరువాతే అందం పుట్టిందని..' రాసిన పాట సినీ పరిశ్రమలో గుర్తింపు తీసుకొచ్చింది.

మద్యం పాటలో మరింత గుర్తింపు...

యువత మద్యం తాగుతూ వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న సంఘటనలపై 'మత్తులో మునిగితిరా..ఓ రామా.. గమ్మత్తుగా ఉందిరా.. ఇల్లే మరిచితీరా ఓ రామా బారే ఇల్లాయేరా..' అనే పాట మంచి గుర్తింపు తెచ్చింది. ఈ పాటను నచ్చిన పరకాల ఎస్సై సుధాకర్ యువతతో టెలీఫిలిమ్ తీయించారు. ఇటీవల భూపాలపల్లిలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో డీఎస్పీ శ్రీనివాస్ ఈ పాటను ప్రజల్లోకి తీసుకెళ్లి రాజ్‌నాయక్‌ను అభినందించారు. అలాగే వచ్చే బతుకమ్మ పండుగకు కూడా పాటలు రాసి ఆల్బమ్ తీస్తున్నట్లు రాజ్ నాయక్ తెలిపారు.





ఆల్బమ్‌ను ఆవిష్కరిస్తున్న గాయకుడు వడ్లకొండ అనిల్‌కుమార్ (ఫైల్)

ప్రోత్సాహం కరువైంది...



"స్వరాష్ట్ర స్వప్నం కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో నేనూ పాల్గొన్న. నా పాటలతో ఎంతో మందిని చైతన్య పరిచాను. రచయిత, గాయకుడిగా రాణిస్తున్నా ప్రభుత్వాలు, అధికారులు ప్రోత్సహించడంలేదు. ప్రస్తుతం కుటుంబపోషణ కోసం ఫొటోస్టూడియో పెట్టుకున్నా. కష్టతరంగా కాలం గడుపుతున్నా. ఇప్పటికైన పాలకులు, అధికారులు తనను గుర్తించాలి."

– బానోత్ రాజ్‌నాయక్, కళాకారుడు

ఆర్టీసీ ద్వంద్వ నీతి

- అధికారులకో న్యాయం.. కార్మికులకు మరో న్యాయం
- చేయని తప్పులకు కార్మికులకు కఠిన శిక్ష
- తప్పుచేసిన అధికారులను వెనకేసుకొస్తున్న వైనం
- మండిపడుతున్న కార్మిక సంఘాలు

ఈ ప్రగతి చక్రం ముందుకు కదులాలంటే డ్రైవర్, కండక్టర్, పటిష్టమైన మెకానిక్‌లు అవసం. ఇలాంటి కింది స్థాయి ఉద్యోగులే ఆర్టీసీకి పునాధి. కానీ వీరి పట్ల అటు యాజమాన్యం, ఇటు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చిన్నచిన్న పొరపాట్లు, చేయని తప్పలకు బలి చేస్తూ వారి కుటుంబాలను వీధి పాలు చేస్తున్నారు. ఇక మరో వైపు ఎంత పెద్ద తప్పలు చేసినా కొందరు పైస్థాయి అధికారులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఆర్టీసీలో కొనసాగుతున్న ఈ ద్వంద్వ నీతిపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

హన్మకొండ : ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో ద్వంద్వ నీతి కొనసాగుతోంది. చిన్నచిన్న పొరపాటు, చేయని తప్పులకు కార్మికులకు పెద్ద శిక్షలు వేస్తున్న యాజమాన్యం, తప్పు చేసిన అధికారులను మాత్రం వెనకేసుకొస్తోందని తెలుస్తుంది. ఇందుకు ఈ ఘటనలే ఉదాహారణగా చెప్పవచ్చు..

నిధుల దుర్వినియోగం...

ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ అక్రమాలకు పాల్పడ్డారు. అక్రమాలపై విచారణ జరిపించారు. విచారణలో వాస్తవాలను సాక్షులు విచారణాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఇలా మూడేళ్లు గడుస్తున్న ఆ అసిస్టెంట్ మెకాని కల్ ఇంజినీర్‌పై ఇప్పటి వరకు ఎలాం టి క్రమ శిక్షణ చర్యలు తీసుకోలేదు. ఈయన వరంగల్ రీజియన్‌లో పని చేస్తున్న నాటి నుంచి జిల్లా కేంద్రం దాటి బయట డిపోలకు వెళ్లలేదు. ఆర్టీసీ బస్సులు స్వల్ప ప్రమాదాలు జరిగినప్పుడు డ్యామేజీ అయితే ఆ ఖర్చును ఇతర వాహనాల నుం చి డ్యూటీలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ నష్టాన్ని వసూలు చేసి డిపోలో అప్పగిస్తారు. ఆ సొమ్మును సదరు అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ ఆర్టీసీ ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నారు. వేలల్లో దుర్వినియోగం జరిగినా అధికారి కావడంతో క్రమ శిక్షణ చర్యలకు అతీతురాలయ్యారు.


టిమ్ బాధితుడు...

పరకాలకు చెందిన డ్రైవర్ వన్‌మ్యాన్ సర్వీసు డ్యూటీ చేస్తున్నాడు. ఈ సర్వీసు భూపాలపల్లి నుంచి హైదరాబాద్‌కు వెళ్తుంది. టిమ్ సర్వీస్ కావడంతో బస్సు నడుపుతూనే డ్రైవర్ టికెట్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో హన్మకొండకు చేరుకోగానే హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు బస్సు ఎక్కారు. వీరికి టిమ్ ద్వారా టికెట్లు ఇచ్చారు. అయితే టిమ్‌లో నుంచి వచ్చిన టికెట్‌పై ప్రింట్ రాకపోవడంతో ఖాళీగా ఉన్న టికెట్‌పై హన్మకొండ టు హైదరాబాద్ అని రాసి ప్రయాణికులకు ఇచ్చారు. సాధారణంగా టికెట్‌పై ప్రింట్ రాకున్న టిమ్‌లో రికార్డు అవుతుంది. డ్రైవర్ అలాగే భావించారు. బస్సు జనగామ చేరుకున్నాక ప్రయాణికులు ఎక్కగానే టికెట్లు జారీ చేశాడు డ్రైవర్. సీట్లు ఖాళీ లేవని చెప్పడంతో ఖంగుతిన్న డ్రైవర్ టికెట్లు పరిశీలించాడు. అప్పుడు అతడికి తాను ఇచ్చిన ఖాళీ టికెట్లు టిమ్‌లో రికార్డు కాలేదని తెలిసి వారికి మరోసారి టికెట్లు జారీ చేశాడు. తర్వాత ఈ బస్సును టీటీఐలు తనిఖీ చేశారు. టిమ్‌లో తేడా ఉన్నట్లు గుర్తించిన అధికారులు డ్రైవర్ అవకతవకలకు పాల్పడ్డారని భావించి కేసు బుక్ చేశారు. దీంతో ఆ డ్రైవర్‌ను అధికారులు సర్వీస్ నుంచి రిమూవల్ (తొలగించారు) చేశారు.

మరో ఘటన...

ఇక హన్మకొండలోని మరో డిపోలో పని చేస్తున్న ఓ అసిస్టెంట్ మెకానిక్ ఇంజినీర్ కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పారిశుద్ధ్య కాంట్రాక్టర్ల పట్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తన అనుకూలమైన వారికి పనులు అప్పగించడానికి టెండర్‌లో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్‌ను వేధింపులకు గురి చేసి పనుల నుంచి తప్పుకునేల చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇక సదరు కాంట్రాక్టర్‌కు రావాల్సిన డిపాజిట్ సొమ్ము వాపస్ ఇవ్వడానికి కాళ్లు అరిగేల తిప్పుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి అధికారులకు కొందరు డివిజనల్ స్థాయి అధికారులు గాడ్‌ఫాధర్లుగా వ్యవహరిస్తూ వెనుకేసుకు వస్తున్నారని, వీరికి శిక్షలు పడకుండా కాపాడుతున్నారనే కార్మికులు గుసగుసలాడుతున్నారు.

పై ఉదాహరణలను పరిశీలిస్తే అధికారులు.. అధికారులు ఒక్కటేనని, వారు తప్పులు చేసినా, నిధుల దుర్వినియోగానికి పాల్పడినా వారిపై ఎలాంటి శిక్షలు విధించరు. కార్మికులు చిన్న పొరపాటు చేసినా, మిషన్ల సాంకేతిక లోపంతో జరిగినా దానికి పెద్ద శిక్షలు అనుభవించాల్సిందే. ఆర్టీసీ అధికారులు ద్వంద్వ నీతికి ఇది నిదర్శనం. కార్మికుల పట్ల అధికారులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇప్పటికే మొత్తుకుంటున్నాయి. అధికారులకు ఒక న్యాయం, కార్మికులకు మరో న్యాయంగా వ్యహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చేయని తప్పలకు కార్మికులను వీధి పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. వేల రూపాయలు సంస్థకు చెల్లించకుండా సొంతానికి వాడుకున్న అసిస్టెంట్ మెకానిక్ ఇంజినీర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నా అధికారులు.. చేయని తప్పులకు, చిన్న చిన్న పొరపాట్లకు ఉద్యోగంలో నుంచి తొలగిస్తూ జీవించే హక్కును హరించి వేస్తున్నారని కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తప్పు చేసిన వారికి శిక్ష వేసే ముందు ఆర్టీసీ అధికారులు కార్మికుడితో పాటు ఆయనపై ఆధారపడిన కుటుంబాన్ని పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని సంఘాలు కోరుతున్నాయి.



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!




- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు

మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❐ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❐ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❐ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❐ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❐ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❐ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❐ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❐ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

- ప్రాజెక్టు : నిజాంసాగర్
- సమయం : 1923 -1931
- నిర్మాణం : మంజీర నది
- వ్యయం : రూ. 3.15 కోట్లు
- నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.
- 1975లో నిల్వ : 11.89 టీఎంసీలు
- 1978లో నిల్వ : 1,405 అ.
- ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
- ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
- డిస్ట్రిబ్యూటరీలు : 84

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎసీంలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

28న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- ఆంధ్రాబ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించిన ఉద్యోగులు



హన్మకొండలోని ఆంధ్రాబ్యాంకు జోనల్ ఆఫీసు ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

హన్మకొండ చౌరస్తా: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్(యుఫ్‌బీయూ) పిలుపు మేరకు ఈనెల 28న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రాబ్యాంక్ అవార్డు ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర జోనల్ సెక్రటరీ బి.సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం హన్మకొండలోని ఆంధ్రాబ్యాంక్ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సతీష్‌కుమార్ మాట్లాడుతు ఈనెల 16, 18 తేదీల్లో ఐబీఏ తో చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన చర్చలు విఫలం కావడంతో 28న దేశ వ్యాప్త సమ్మెకు పూనుకున్నట్లు తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో 9 యూనియన్లకు చెందిన 10 లక్షలకు పైగా అధికారులు, అవార్డు స్టాఫ్ సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఐనవోలు(వర్ధన్నపేట): గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలని, అర్హులైన వారిని రెగ్యులర్ చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం(టీఆర్‌ఎస్ కేవీ అనుబంధం) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కంజర్ల భాస్కర్ కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని పెరుమాండ్లగూడెంలో ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు వినతిపత్రం అందించారు. సుదర్శన్, అశోక్, సుధాకర్, రమేష్, శ్యాం, సదానందం, రాజు, కుమార్, ఉన్నారు.

నేడు అవగాహన సదస్సు

హన్మకొండ: అటవీశాఖ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలపై బుధవారం ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హన్మకొండ కిషన్‌పురలోని విన్నర్స్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ లెక్కల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్, సిలబస్, సన్నద్ధమయ్యే విధానం, అంశాలపై నిపుణులు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 4.30 గంటలకు హన్మకొండ నయీంనగర్‌లోని పుష్పాంజలి ఫంక్షన్‌హాల్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సదస్సుకు హాజరైన అభ్యర్థులకు 50 శాతం రాయితీపై అటవీశాఖ ఉద్యోగానికి సంబంధించిన జనరల్ స్టడీస్ పుస్తకాన్ని ఇవ్వనున్నట్లు వివరించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 96420 06070 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

- పరకాలలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- కలెక్టర్, సీపీ,మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల నివాళి
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రులు, నాయకులు



భౌతికకాయం వద్ద పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఈర్మియా

పరకాల:

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య భౌతికాయానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం జరిగాయి. అనారోగ్యంతో హైదారాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన నివాసంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఏర్పాటు చేసిన అనంతరం మధ్నాహ్నం 2 గంటలకు అంతిమయాత్ర నిర్వహించి సంతాపం ప్రకటించారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, పరకాల, నర్సంపేట ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పరకాల నగర పంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, ఎంపీపీ సులోచన, జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, కె.విజయరామారావు, ఎమ్మెల్యే రాజయ్య, మాజీ విప్ వెంకటరమణారెడ్డి, డీసీసీబీ చైర్మన్ రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరోగ్యం, కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకట్రామిరెడ్డి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. పరకాల చలివాగు సమీపంలోని ఆయన సొంత పొలంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియాలు పూర్తి చేశారు. అంతిమయాత్రలో పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి మోహన్‌రావు, జెడ్పీ మాజీ చైర్మన్ సమ్మారావు, కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ ఈ.వి.శ్రీనివాసారావు, వైఎస్సార్ సీపీ వరంగల్ అర్బన్, జనగామ జిల్లా అధ్యక్షులు సంగాల ఈర్మియా, కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు శ్రీహరి,వరంగల్ అర్బన్ అధ్యక్షులు శ్రీనివాస్ కుడా మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, దళిత సంఘం నాయకులు బొమ్మల కట్టయ్య, మంద కుమార్‌మాదిగ, కృష్ణారావు, భాస్కర్, సంపత్‌కుమార్, సారంగఫాణి, సంతోష్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు వైఎస్సార్ సీపీ నివాళి

కాజీపేట రూరల్: కాంగ్రెస్ మాజీ మంత్రి, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొచ్చు సమ్మయ్య బౌతికకాయాన్ని పరకాలలో మంగళవారం వైఎస్సార్ సీపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సంగాల ఈర్మియా, జిల్లా ప్రధాన కార్యదర్శులు జన్ను విల్సన్ రాబర్ట్, నెమలిపురి రఘు, మడేల్ వీరన్నలు సందర్శించి పూలమాలలు ఉంచి నివాళులర్పించి సంతాపం వెలిబుచ్చారు. ఈర్మియా మాట్లాడుతూ ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

మెట్లపై నుంచి దిగుతూ జారిపడిన వృద్ధుడు

- తలకు తీవ్ర గాయాలు
- సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలింపు
- చికిత్స పొందుతూ రాత్రి మృతి
- జనగామ కలెక్టరేట్‌లో ఘటన



ఏరియా ఆస్పత్రిలో వృద్ధుడికి చికిత్స చేస్తున్న డాక్టర్, పర్యవేక్షిస్తున్న జేసీ, డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్

జనగామ: కలెక్టర్ కార్యాలయ భవనం మెట్లపై నుంచి కిందకు దిగుతుండగా ఓ వృద్ధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రగాయాలపాలయ్యాడు. గమనించిన అధికారులు, సిబ్బంది అతడిని సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం జనగామ కలెక్టరేట్‌లో చోటు చేసుకుంది. బాధితుడి పెద్ద కుమారుడు మనోహర్‌రెడ్డి కథనం ప్రకారం.. నర్మెట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన వంగ గోపాల్‌రెడ్డి జనగామ మండలం పెద్దరామన్‌చర్లలో నివాసం ఉంటున్నాడు. గ్రామంలో 20 ఎకరాల భూమిలో నాలుగు ఎకరాలు అమ్ముకున్నారు. మిగతా 16 ఎకరాలను తన సోదరుడు వెంకట్‌రెడ్డితో కలిసి పంపకాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. తన వాటాగా 8 ఎకరాల కావాలని ఆర్డీఓకు అర్జీ పెట్టుకోగా, ఈ నెల 26న జరిగే జేసీ కోర్టుకు రావాలని పిలుపువచ్చింది. 26న జరిగే భూమి పంచాయతీ విషయమై కలెక్టర్‌ను కలిసి తమ గోడును చెప్పుకునేందుకు వచ్చాడు. ఈ సందర్భంగా కలెక్టరేట్ గది వద్దకు వెళ్లగా ఆమె లేకపోవడంతో పై అంతస్తు నుంచి కిందికి వస్తుండగా ప్రమాదవశాత్తూ మెట్లపై నుంచి జారిపడ్డాడు.గమనించిన కలెక్టరేట్ ఏఓ విశ్వప్రసాద్, సీనియర్ అసిస్టెంట్లు రాజు, శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేటర్లు నందకిషోర్, నవాజ్ వృద్ధుడిని ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో సిటీ స్కానింగ్ తో పాటు ఇతర ప్రాథమిక వైద్య పరీక్షలను నిర్వహించిన అనంతరం 108లో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న గోపాల్‌రెడ్డి మంగళవారం రాత్రి మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, గోపాల్‌రెడ్డి మృతితో కలెక్టర్, ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

'కంతనపల్లి'ని నిర్మించి నీరందించాలి



ఆలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ కిసాన్‌మోర్చా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి శంకరయ్య

ఐనవోలు(వర్ధన్నపేట): కంతనపల్లి ప్రాజెక్టును నిర్మించి కేసీఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన మాటను నిలుపుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఆకుల శంకరయ్య డిమాండ్ చేశారు. ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బొళ్లపెల్లి మహేశ్వర్ గౌడ్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీరాంసాగర్ పునరుజ్జీవనం పేరుతో కాళేశ్వరం నుంచి పలు డ్యాంలు కట్టి అక్కడి నుంచి చివరకు ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లాకు సాగునీరు అందిస్తామని కేసీఆర్ చెప్పడం కాలయాపన మాటలేనన్నారు. సీఎం కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం నుంచి ఎస్సారెస్పీలోకి పంపింగ్ చేసి కాకతీయ కాల్వ ద్వారా 18 లక్షల ఎకరాలకు నీరందిస్తామనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రవీందర్‌రెడ్డి, రమేష్, కోటేశ్వర్‌రావు, స్వామి, మోహన్, ప్రసాద్, పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులకు మచ్చ తెస్తున్న స్పీకర్

- టీడీపీ నేత గండ్ర సత్యనారాయణ ఆరోపణ



మాట్లాడుతున్న సత్యనారాయణరావు

వరంగల్: ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వారితో కార్యవర్గం ఎన్నుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయించి రాజ్యాంగ పరమైన హక్కులకు భూపాలపల్లి ఎమ్మెల్యే, స్పీకర్ మధుసూదనాచారి మచ్చ తెస్తున్నారని టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. హన్మకొండలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ములుగు గణపురం మండలంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు షెడ్యూలు ప్రకారం జరుపకుండా రెండేళ్లు ఆలస్యంగా ఈనెల 8న నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. ఆగస్టు 10న నామినేషన్లు ప్రక్రియ ప్రారంభం కాగా 21న ఉదయం 8 నుంచి ఒంటి గంట వరకు పోలింగ్ జరిగిందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన ఓట్ల లెక్కింపులో టీడీపీకి చెందిన ఐదుగురు, టీఆర్‌ఎస్‌కు చెందిన నలుగురు డైరెక్టర్లు గెలుపొందినట్లు తెలిపారు. దీంతో సంఘంలో అర్హులైన సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోలేక పోయారన్న లేఖను రాష్ట్ర మత్స్యశాఖ మంత్రికి ఇప్పించి ఆధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికలు నిలిపి వేయించేందుకు స్పీకర్ భూపాలపల్లి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయించారని తెలిపారు. టీడీపీ నేతలు అశోక్‌కుమార్, రఘునాథ్‌రెడ్డి, మన్సూర్‌ఖాన్, సారంగం, రహీం, సాం బయ్య, శ్యాం, ఈశ్వరాచారిలు పాల్గొన్నారు.

రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా అజయ్ దివేది



కాజీపేట రూరల్ : కాజీపేట రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా అజయ్ దివేది నియామకం అయ్యారు. గతంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా ఇక్కడ పని చేసిన సత్యనారాయణ ఇటీవల ఉద్యోగ విరమణ పొం దారు. ఆయన స్థానంలో భద్రాచలం హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న దివేదిని కాజీపేటకు సికింద్రాబాద్ రైల్వే అధికారులు బదిలీ చేశారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని రైల్వే కాలనీలు, రోడ్లు ఎప్పటికప్పుడు సిబ్బంది తో శభ్రం చే పించేందుకు కృషి చేస్తానని హెల్త్ ఇన్‌స్పెక్టర్ అజయ్ తెలిపారు.

టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని పరిశీలించిన 'ఆలీద్ర' డైరెక్టర్

మడికొండ : మడికొండలోని ఏర్పాటు చేయనున్న టెక్స్‌టైల్ పార్కును స్థలాన్ని సురత్‌కు చెందిన ఆలీద్ర టెక్స్‌టైల్ కంపెనీ డైరెక్టర్ సురేష్ మంగళవారం పరిశీలించారు. కాకతీయ టెక్స్‌టైల్ వీవర్స్ ఆండ్ వేల్ఫర్ పొదుపు, పరపతి పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో 60 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయనున్న ఈ పార్కును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేల్ఫర్ సొసైటీ సంఘం అధ్యక్షుడు సి.హెచ్ దర్గాస్వామి మాట్లాడుతూ వచ్చే ఎనిమిది నెలలలోపు టెక్స్‌టైల్ పార్కులో 364 షెడ్ల నిర్మాణం పూర్తి చేసి యూనిట్ల యజమానులకు అప్పగిస్తామని తెలిపారు. ఒక్కో యూనిట్‌లో 15 నుంచి 20 మంది వరకు ఉద్యోగలు అవసరం ఉంటుందన్నారు. తెలంగాణ నుంచి సూరత్, బీమండి, ఇతర ప్రాంతాలకు వలస వెల్లిన కార్మికులను ఇక్కడకు తీసుకోస్తామని పెర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో రూ.8 కోట్లు మంజూరు కాగా సొసైటీ తరపున రూ.2 కోట్లతో పార్కు స్థలంలో రోడ్లు, సైడు కాల్వలు, విద్యుత్, ప్రహరి గోడను నిర్మించి అభివృద్ధి చేశామన్నారు. గత సంవత్సరం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు సూరత్‌లో పర్యటించినప్పుడు ఆలీద్ర కంపెనీని సందర్శించినట్లు స్వామి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో అతిత్వరలోనే పార్కును ప్రారంభింస్తామని హామీ ఇచ్చారు. ఆలీద్ర సంస్థ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ మా కంపెనీకి సంబంధించిన టెక్స్‌టైల్ మిషనరీలను ఇతర దేశాలకు ఎగుమతు చేస్తున్నమని, తెలంగాణలోనూ మా మిషనరీలను అందించేందుకు సిద్ధంగా ఉన్నమన్నారు. మిషనరీల భాద్యత పూర్తిగా మా కంపెనీ చూసుకుంటుందని తెలిపారు. ప్రారంభానికి ముందే కొంత మందికి మిషనరీలపై శిక్షణ ఇస్తామన్నారు. సూరత్‌లోను వరంగల్ నుంచి వచ్చిన వారు పని చేస్తున్నారని, అక్కడి వారిని ఇక్కడకు రప్పించి ఇక్కడే ఉండే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సోమయ్య, ఐలయ్య, వీరన్న, నాగేష్, రాజు, రమేష్, దేవేందర్‌రావు, రవి, సదానందం, శ్రీశైలం, 34వ డివిజన్ కార్పొరేటర్ జోరిక రమేష్, బైరి కొంరయ్య, వస్కుల దేవేందర్, గడ్డం అయిలయ్య, దువ్వ నవీన్, బ్రదర్ అనిల్, కార్తీక్ పాల్గొన్నారు. అనంతరం ఆలీద్ర డెరెక్టర్ సురేష్, సొసైటీ అధ్యక్షుడు దర్గాస్వామి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా మిషనరీలపై ఎమ్మెల్యేకు వివరించారు.


మడికొండలో టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న సురేష్, సొసైటీ సభ్యులు

నేడు అడ్తీ, వ్యాపార వర్గాల సమావేశం

వరంగల్ సిటీ : వరంగల్ వ్యవసాయ మార్కెట్లోని కార్యాలయంలో బుధవారం అడ్తీ, వ్యాపారల వర్గాల సమావేశం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ తెలిపింది. మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, అన్ని అడ్తీ సెక్షన్ల అధ్యక్షులు, వ్యాపారులు హాజరు కావాలని వారు కోరారు. సమావేశంలో ప్రధానంగా గుర్తింపు కార్డుల జారీ, ఈ–నామ్ ద్వారా పత్తి క్రయవిక్రయాలు, మార్కెట్ బంద్‌లపై చర్చించనున్నట్లు, వేమెంట్ ఇంటిగ్రేషన్, మార్కెట్ ఫీజుల బకాయిలు, యూనియన్ల గొడవ తదితర అంశాలపైన ప్రధాన చర్చ ఉంటుందని చైర్మన్, కార్యదర్శి తెలిపారు.

అపరాల యార్డులో పెసరు రైతుల నిరసన

వరంగల్ సిటీ : వరంగల్ వ్యవసాయ మార్కెట్లోని అపరాల యార్డులో మంగళవారం పెసరు రైతులు నిరసన వ్యక్తం చేశారు. అమ్మకానికి తీసుకొచ్చిన పెసళ్లను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఎవరు రావడం లేదని తమ రాశుల వద్ద నిరసన తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ విధులు నిర్వర్తిస్తున్న యార్డు ఇన్‌చార్జి గ్రేడ్–2 కార్యదర్శి జగన్‌మోహన్‌ను వివరణ కోరగా.. పెసల్లు గరిష్ఠంగా రూ.4,800 మంచి ధర పలికిందని తెలిపారు. అయితే కొందరు రైతులు (20 రాశులు) పూర్తిగా నల్లని, బావుడాలతో కూడిన పెసళ్లను అమ్మకానికి తెచ్చారని వ్యాపారులు వాటిని కొనుగోలు చేయడానికి నిరాకరించనట్లు తెలిపారు. దీంతో కార్యదర్శి శ్రీనివాస్ వ్యాపారులతో మాట్లాడి పాడైన బావుడాల పెసళ్లను సైతం క్వింటాళ్‌కు రూ.1,500తో కొనుగోలు చేయించారు. దీంతో రైతుల నిరసనకు విరమించారు.

కార్యదర్శి చొరవతో సద్దుమణిగిన సమస్య


అపరాలు యార్డులో నిరీక్షిస్తున్న రైతులు

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు 26 వరకు గడువు పెంపు

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువు పెంచినట్లు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకయ్య మంగళవారం తెలిపారు. ఈనెల 26వ తేదీ వరకు ఫీజు చెల్లించుకుని చేరాలని వారు పేర్కొన్నారు. ఇటీవల కేయూ పీజీ సెట్ అభ్యర్థులకు సీట్లు కెటాయించి ఈనెల 22వ వరకు ఫీజులు చెల్లించాలని నిర్ణయించిన విషయం విధితమే. అయితే 22న చివరి రోజు బ్యాంకుల సమ్మెతో విద్యార్థులు ఫీజులు చెల్లించలేకపోయారు. మరోవైపు వివిధ విద్యార్థి సంఘాలు కూడా పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువు పెంచాలని కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. 37 కోర్సుల్లో కలిపి 14 వేల సీట్లు ఉండగా అందులో మంగళశారం వరకు 5 వేల మంది విద్యార్థులే అడ్మిషన్లు పొందారు. ఈనెల 26 వరకు గడువు ఉన్నందున వివిధ కళాశాలల్లో సీటు వచ్చిన విద్యార్థులు చేరాలని కోరారు. ఎంట్రెన్స్ లేని పీజీ కోర్సుల అడ్మిషన్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. కాగా, స్పెషల్ కేటగిరీల ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, క్యాప్, పీహెచ్‌సీ విద్యార్థులు ఈనెల 26న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగనుందని తెలిపారు. అదే రోజు సీట్ల కెటాయింపు కూడా జరగనుందన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోషియేషన్

జిల్లా అధ్యక్షుడిగా బేతి రాజు



కాశిబుగ్గ : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోషియేషన్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కాశిబుగ్గకు చెందిన బేతి రాజు నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు జి.ప్రశాంత్ ఫ్యాక్స్ ద్వారా నియామకపు పత్రాన్ని పంపించారు. కాగా, నియామక పత్రాన్ని అందుకున్న రాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉమ్మడి జిల్లా పరిదిలోని ప్రజలకు చట్టాలు, హక్కులపై సెమినార్లు నిర్వహించి చైతన్య పరుస్తానని తెలిపారు.

పోటెత్తుతున్న నిరుద్యోగులు

ఏటూరునాగారం : ఐటీడీఏ కార్యాలయంలోని గిరిజన ఉప ఉపాధి కార్యాలయానికి గిరిజన నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పోటీ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయడంతో గిరిజన నిరుద్యోగులంతా ఉపాధి కార్యాలయానికి బాటపట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజనులకు ఉప ఉపాధి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు వీరి జాబితాలను పంపించడం జరుగుతుంది. దీంతో ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశించిన గిరిజనులు రిజిస్ట్రేషన్ కోసం ఆరాటపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లోని గిరిజనులు ఇక్కడే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిఉంది. దీని ద్వారా అయిన తమకు ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఆగస్టు నెలలో 450 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ల్యాబ్ అసిస్టెంట్ సారయ్య తెలిపారు.


గిరిజన ఉప ఉపాధి కార్యాలయం వద్ద అభ్యర్థులు



ఇంటర్వ్యూ



పేరు : సునీత
గ్రేటర్ వరంగల్ ఉద్యానవన అధికారిణి
అంశం : హరితహారం

వరంగల్ అర్బన్: గ్రేటర్‌లో హరితహారం లక్ష్యం ఎంత, ఎన్ని మొక్కలు నాటారు అనే విషయాలపై మంగళవారం గ్రేటర్ వరంగల్ ముఖ్య ఉద్యానవన అధికారిణి సునీత 'సాక్షి'తో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: గ్రేటర్‌లో హరితహారం లక్ష్యం ఎంత?
జవాబు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గ్రేటర్ వరంగల్ పరిధిలో 10లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 'కుడా' నుంచి 5లక్షల మొక్కలు తీసుకున్నాం. అటవీ శాఖ నుంచి మరో 5లక్షల మొక్కలను తీసుకుంటున్నాం.

ప్రశ్న: ఎన్ని మొక్కలు నాటారు?
జవాబు: గ్రేటర్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో, రహదారుల్లో, ఖాళీ స్థలాల్లో 8.,40లక్షల మొక్కలు నాటాం. నెలఖారు వరకు మిగిలిన లక్ష్యాన్ని చేరుకుంటాం.

ప్రశ్న: ప్రజలు మొక్కలు ఎక్కడ తీసుకోవాలి?
జవాబు: నాలుగు డివిజన్లకు ఒక గ్రేటర్ వాటర్‌ట్యాంక్‌లలో మొక్కలను అందుబాటులో ఉంచాం. అవసరమైన వారు మొక్కలను తీసుకెళ్ళాలి.

ప్రశ్న: జియో ట్యాగింగ్ చేస్తున్నారా?
జవాబు: ప్రతి మొక్కను జియోట్యాగింగ్ తప్పనిసరిగా చేస్తున్నాం.

ప్రశ్న: మొక్కల సంరక్షణ ఎలా?
జవాబు: మూడు నెలల కోసం ప్రతి డివిజన్‌కు ఇద్దరు చొప్పన వ్యక్తులను నియమించాం. మొక్కలను నాటడం, సంరక్షణ బాధ్యతలను అప్పగించాం. 5 ట్రాక్టర్ల ద్వారా నేరుగా సరఫరా చేసి, ప్రత్యేక ట్రాక్టర్ ద్వారా గుంతలు తీయించి మొక్కలు నాటుతున్నాం.

ప్రశ్న: మొక్కలను నాటడం, సంరక్షణ నత్తనడకన కొనసాగుతుందనే ఆరోపణలున్నాయి?
జవాబు: వాస్తవం కాదు. అన్నీ వర్గాల ప్రజలను, కార్పొరేటర్లను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుతున్నాం. మొక్కలను పెద్దఎత్తున నాటుతున్నాం.

సుబేదారి హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం



మందులు అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్

జులైవాడ: హన్మకొండ సుబేదారిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం ప్రశాంతి ఆస్పత్రి ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ హరీష్‌రాజ్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. డీఈఎంఓ అశోక్‌రెడ్డి కార్పొరేటర్ మాధవిరెడ్డి, డాక్టర్లు బాబు మేడార్కర్, గౌతం, యాకూబ్, కోఆర్డినేటర్ వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

న్యూశాయంపేట: నగరంలోని ఆరో డివిజన్ మామునూర్ గ్రామానికి తాళ్లపల్లి చిన్న ఉప్పలయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అతని కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 25వేల చెకుక మంజూరైంది. ఈ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అరూరి రమేష్ అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల యాదగిరి, రేగూరి శ్రీనివాస్‌రెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల నిరసన

రామన్నపేట: అఖిల భారత విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపక సంఘం పిలుపు మేరకు తెలంగాణ విశ్రాంత అధ్యాపకుల సంఘం నాయకులు మంగళవారం లాల్‌బహదూర్ కళాశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 యుజిసి పే రివిజన్ కమిటీ సిఫార్సు మేరకు వేతన సవరణ ఉత్తర్వులను కేంద్ర మానవ వనరుల శాఖ త్వరగా విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సదాశివశంకర్, యాదగిరి, రమ, ఉవ, మేరీ మైఖేల్, రవీందర్‌రెడ్డి, మినేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్ అదుర్స్..



భీమారంలోని శ్రీ చైతన్య(టీ.జీ) జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు స్థానిక జగతిగార్డెన్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బూర సురేందర్‌గౌడ్, కళాశాల డైరెక్టర్లు బూర రాజేందర్, జలేందర్, ప్రిన్సిపాల్ లింగమూర్తి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. - భీమారం

తపాలా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి



తపాలా ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న కార్పొరేటర్ రమేష్

మడికొండ: గ్రామీణ తపాలా ఉద్యోగుల డిమాండ్‌ను వెంటనే అమలుచేయాలని 34వ డివిజన్ కార్పొరేటర్ జోరిక రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా 7వ రోజు మడికొండ సబ్ పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. తపాల ఉద్యోగులకు కార్పొరేటర్ జోరిక రమేష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెలోని ప్రాధాన డిమాండ్లు ఏఐజీడీయస్ సూచించిన సవరణలతో సహా జీడియస్ కమిటీ రిపోర్టును అమలుచేయాలని, జీడీయస్‌లకు 8గంటలు పనికల్పించి సివిల్ సర్వెంటు హోదా కల్పించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపాల ఉద్యోగులు జవ్వాజి కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, కోమల, శ్రీదేవి, శంకర్, రంజిత్, యాదయ్య, వీరన్న, యాదగిరి, రమేష్, సంపత్, సంఘిభావంగా టీఆర్‌ఎస్ నాయకులు బైరి కొంరయ్య, రాజేందర్, బ్రదర్ అనిల్, వినోద్, మహేందర్ పాల్గొన్నారు.

నోరు అదుపులో పెట్టుకో..



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు హనుకాంత్

కాజీపేట: దళితులపై మాట్లాడేటప్పుడు ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని షెడ్యూల్ కులాల హక్కుల సాధికారత సంస్థ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యమడాల హనుకాంత్ హెచ్చరించారు. మంగళవారం కాజీపేట రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దళిత ఓటు బ్యాంకుతో గెలిచి వారినే కించపరచడం తగదని హితవు పలికారు. రాష్ట్ర కార్యదర్శి పసునూరి మనోహర్ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మరోమారు మాట్లాడితే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచి పచ్చ చొక్కా తొడుకున్న ఆదినారాయణరెడ్డికి రాజకీయ విలువలు తెలియవని, వెంటనే దళితులకు బేషరత్‌గా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాళ్లపల్లి బాబు, నల్ల లలిత, ఇమ్మడి భాగ్యమ్మ, వినోద, మరియమ్మ, జన్ను శ్యాం, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ ఐటీఐ కళాశాలలపై చర్య తీసుకోవాలి'

విద్యారణ్యపురి: జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఐటీఐ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య (ఏబీఎస్‌ఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ ఐటీఐలు అధికఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమావేశంలో ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ మారపెల్లి క్రాంతికుమార్, సాయి, మేకల రంజిత్, శివ, శంకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర పరిశోధనకు జర్నలిజం విద్యార్థులు

కేయూ క్యాంపస్: హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో జర్నలిజం కోర్సు చదువుతున్న విద్యార్థులు నెలరోజుల పాటు క్షేత్ర స్థాయి పరిశీలన కోసం మంగళవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మధుకర్ మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులకు రిపోర్టింగ్, ఎడిటింగ్, ఫోటోజర్నలిజం, టీవీ జర్నలజం, రేడియో, సోషల్‌మీడియా రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరికుమార్, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

'డీఎస్సీపై కాలయాపన వద్దు'

విద్యారణ్యపురి: రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా జాప్యం చేయటం సరికాదని నిరుద్యోగులను ఆందోళనకు గురిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, డీఎడ్ విద్యార్థి సంఘం బాధ్యులు రామ్మోహన్‌రెడ్డి, శ్రీనునాయక్, రవి, నరేష్, కోటేష్, భాను, నవీన్, రవిదాస్, స్వప్న, మౌనిక, సరస్వతీ, ప్రణీత, సంజన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. టెట్ పరీక్ష నిర్వహించి నేటికి నెలరోజులు పూర్తియ్యాయని, టెట్ ఫలితాలు కూడా వెల్లడించి 20రోజులు గడిచిపోతున్నా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు సెప్టెంబర్ 11 తేదీలోపు ఉపాధ్యాయ నియమాకాలు పూర్తిచేస్తామని అఫిడెవిట్ దాఖలు చేసిన ప్రభుత్వం ఇప్పటివరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవటం శోచనీయమన్నారు. ఈనెల 21న సమావేశం నిర్వహించి డీఎస్సీపై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఆ మాటే మరిపోయారన్నారు. ఇప్పటికైనా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఆర్ట్స్ కాలేజీలో హరితహారం

హన్మకొండ అర్బన్: హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్సుఅండ్‌సైన్స్ కళాశాల ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాళ్లపెల్లి కుమారస్వామి, సుబేదారి పోలీస్‌స్టేషన్ సీఐ శ్రీనివాస్‌రావు మంగళవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మెట్టు కుమారస్వామి, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కాజీపేట అర్బన్: నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు బస్కే శంకర్ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతూ ఇటీవల మృతి చెందాడు. మృతుడికి భార్య సుజన, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని బీజేపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మంగళవారం పరామర్శించారు.

వినాయకచవితి ఉత్సవాలకు సహకరించాలి

కాజీపేట: వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా రౌడీషీటర్లు పోలీసులకు సహకరించాలని సీఐ రమేష్‌కుమార్ కోరారు. కాజీపేట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌లో ఎస్సైలు వెంకటేష్, సాంబమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలి

మడికొండ: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులు తప్పకుండా వేయించుకోవాలని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మణెమ్మ సుచించారు. మంగళవారం మడికొండలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని హెచ్‌ఎం మణెమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నె చంద్రయ్య, భిక్షపతి, పెండ్యాల నాగలక్ష్మి, నిర్మల, స్వేత, ఏఎన్‌ఎం సుగుణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

కాజీపేటలో..

కాజీపేట: కాజీపేట సెయింట్ ఫ్రాన్సిస్ అక్షర ఉన్నత పాఠశాలలో మంగళవారం మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ రాజిడి నవీన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు బస్కే కృష్ణ, సిరిల్‌లారెన్స్, మర్యాలకృష్ణ, నర్సింగరావు పాల్గొన్నారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బీహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచప్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంబే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యుమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూని' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహ్మపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రాహ్మణి

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనసావో కొండలు
3) వరాహా పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
 II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$
2. I. $3x^2 - 16x + 21 = 0$
 II. $6y^2 + 25y + 21 = 0$
3. I. $2x^5(x^{-2}) = 128$
 II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$
4. I. $20x^2 - 108x + 144 = 0$
 II. $25y^2 - 90y + 72 = 0$
5. I. $2x^2 + 18x + 36 = 0$
 II. $y^2 - 3y - 18 = 0$
6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
 a) 1200 b) 1000
 c) 1205 d) 1125
 e) None of these
7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
 a) 6 days b) 8.1 days
 c) 5.1 days d) 7 days
 e) None of these
8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money



IBPS RRB Special
Quantitative Aptitude

did he borrow?
 a) Rs. 8000
 b) Rs. 10000 c) Rs. 12000
 d) Rs. 9000
 e) None of these
9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
 a) Rs. 15000
 b) Rs. 12500 c) Rs. 16000
 d) Rs. 12000
 e) None of these
10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
 a) 10% b) 15%
 c) 50% d) 0%
 e) 100%
11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
 a) 1000 ml b) 700 ml
 c) 300 ml d) 900 ml
 e) None of these
12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
 a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
 c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
 e) None of these
13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
 a) 2 months
 b) 5 months c) 4 months
 d) 3 months
 e) None of these
14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
 a) Rs. 600/- b) Rs. 400/-
 c) Rs. 500/- d) Rs. 540/-
 e) None of these


Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
 a) 1045 b) 941
 c) 836 d) 1254
 e) None of these
16. 3, 5, 8, 12, 17, ?, 30
 a) 25 b) 27
 c) 22 d) 24
 e) None of these
17. 1, 8, 27, 64, ?, 216, 343
 a) 145 b) 160
 c) 125 d) 180
 e) None of these
18. 4, 6, 12, ?, 90, 315, 1260
 a) 42 b) 36
 c) 24 d) 30
 e) None of these
19. 18, 21, 16, 23, 12, 25, ?
 a) 24 b) 8
 c) 14 d) 10
 e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
 $x^2 + 10x - 3x - 30 = 0$
 $x(x + 10) - 3(x + 10) = 0$
 $x = -10, 3$
 II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
 Hence, $x < y$ ***Ans: a***
2. I. $3x^2 - 16x + 21 = 0$
 $3x^2 - 9x - 7x + 21 = 0$
 $(3x - 7)(x - 3) = 0$
 $x = 3, \frac{7}{3}$
 II. $6y^2 + 25y + 21 = 0$
 $6y^2 + 18y + 7y + 21 = 0$
 $y = -\frac{7}{6}, -3$
 Hence, $x > y$ ***Ans: b***
3. I. $2x^5 (x^{-2}) = 128$
 $2x^3 = 128$
 $x = 4$
 II. $y^9 = \frac{y^{11}}{8}$
 $8 = y^2$
 $y = 2\sqrt{2}$
 Hence, $x > y$ ***Ans: b***
4. I. $20x^2 - 108x + 144 = 0$
 $20x^2 - 60x - 48x + 144 = 0$
 $20x (x - 3) - 48(x - 3) = 0$
 $x = 3, 2.4$
 II. $25y^2 - 90y + 72 = 0$
 $25y^2 - 60y - 30y + 72 = 0$
 $5y (5y - 12) - 6(5y - 12) = 0$
 $y = 2.4, 1.2$
 Hence, $x \geq y$ ***Ans: d***
5. I. $2x^2 + 18x + 36 = 0$
 $x^2 + 9x + 18 = 0$
 $x^2 + 6x + 3x + 18 = 0$
 $x(x + 6) + 3(x + 6) = 0$
 $x = -6, -3$
 II. $y^2 - 3y - 18 = 0$
 $y^2 - 6y + 3y - 18 = 0$
 $y(y - 6) + 3(y - 6) = 0$
 $y = 6, -3$
 Hence, $x \leq y$
 Ans: e
6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
 $\therefore$ C = 1000
 $\therefore$ Selling price
 $= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
 Ans: d
7. A $\Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
 A $\Rightarrow$ total work in
 $3 \times 4 = 12$ days.
 B $\Rightarrow \frac{1}{6}$ th work in 3days
 B $\Rightarrow$ total work in
 $6 \times 3 = 18$ days
 C $\Rightarrow$ half the work in 5 days
 C $\Rightarrow$ total work in
 $2 \times 5 = 10$ days
 LCM of 12, 18, 10 is 180 units
 A's 1 day's work = 15 units
 B's 1 day's work = 10 units
 C's 1 day's work = 18 units
 A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
 Remaining work = 180 – 129 = 51 units
 B completes the remaining work in 5.1 days.
 Ans: c
8. (4 years) (6 years) (5 years)
 $8 \times 4 + 10 \times 6 + 12 \times 5$
 32 + 60 + 60 = 152%
 152% $\Rightarrow$ 12,160
 Principle $\Rightarrow$ 100%
 $= 12160 \times \frac{100}{152} = 8000$
 Ans: a
9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
 $\therefore$ 27% $\Rightarrow$ 3375
 Principle $\Rightarrow$ 100%
 $= \frac{3375 \times 100}{27} = 12500$
 Ans: b
10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
 Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
 By substituing eq. (2) in (1)
 3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
 1.5 Ravi = 1.5 Rajesh
 Ravi = Rajesh
 Their earnings are equal.
 Ans: d
11. In 1000 ml of mixture
 Alcohol = 700 ml
 Water = 300 ml
 Let x ml of alcohol is mixed
 According to question
 $= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
 Ans: a
12. 2B, 4R, 5G, 1Y
 $P(\text{B or Y}) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
 $= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$
 Ans: b
13. A : B
 $3 \times 4 : 5 \times t$
 Profit ratio $= \frac{4}{5}$
 $\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
 t = 3 months ***Ans: d***
14. Let the cost price of article A = Rs. x
 Cost price of article
 $B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
 Marked price of article
 $A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
 Marked price of article
 $B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
 According to question,
 $\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
 $\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
 $\therefore x$ = Rs.500/- ***Ans: c***
15. 6 7 16 51 208 **?=1045** 6276
 (+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
 $\therefore ? = (208 + 1) \times 5 = 1045$
 Ans: a
16. 3 5 8 12 17 **? = 23** 30
 +2 +3 +4 +5 +6 +7
 $\therefore ? = 17 + 6 = 23$ ***Ans: e***
17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
 $64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
 $216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
 $\therefore ? = 5^3 = 125$ ***Ans: c***
18. 4 6 12 **?=30** 90 315 1260
 ×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
 $\therefore ? = 12 \times 2.5 = 30$
 Ans: d
19. 18 21 16 **23** 12 25 ?=8
 +3 -5 +7 –11 +13 –17
 Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
 $\therefore ? = 25 - 17 = 8$ ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



సాక్షి ఫొటోగ్రాఫర్ వరప్రసాద్‌కు రాష్ట్రస్థాయి అవార్డు





అవార్డుకు ఎంపికైన చిత్రం ఇదే..

విద్యారణ్యపురి : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2016లో బెస్ట్ ఫొటోగ్రాఫర్ పోటీల్లో వరంగల్ సాక్షి ఫొటోగ్రాఫర్ పెద్దపెల్లి వరప్రసాద్‌కు బెస్ట్ ఫొటో న్యూస్ ఫీచర్ కేటగిరీలో కన్సోలేషన్ బహుమతి లభించింది. తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల 23న సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి చేతుల మీదుగా వరప్రసాద్ ఈ బహుమతిని అందుకోనున్నారు. వరంగల్ ఖిలాకు చెందిన వరప్రసాద్ గత 18 సంతవ్సరాలుగా మీడియాలో ఫొటోగ్రాఫర్‌గా కొనసాగుతున్నారు. గడిచిన ఆరేళ్లలో ఐదు సార్లు రాష్ట్ర స్థాయి బహుమతులు గెల్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012లో ఉత్తమ ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా ఎంపికై రాష్ట్ర గవర్నర్ నర్సింహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మేడారం జాతర సందర్భంగా 2008, 2010, 2012, 2014లో కూడా రాష్ట్ర స్థాయి బహుమతులు సాధించారు.

GREATER WARANGAL
సాక్షి గ్రేటర్ వరంగల్ I
బుధవారం 23-8-2017 www.sakshi.com



గిటార్ వాయిస్తున్న విద్యార్థులు

స్టెప్పులు వేస్తున్న విద్యార్థినులు

నిట్‌లో జోష్..

- అట్టహాసంగా టెక్నోజియాన్ లోగో ఆవిష్కరణ
- అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

కాజీపేట అర్బన్:

వరంగల్ నిట్‌లో ఏటా నిర్వహించే మూడు రోజుల 'టెక్నోత్సవం'.. టెక్నోజియాన్ సంబరాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది ఉత్సవాలకు అల్క్వీమియా అనే పేరును ఖరారు చేశారు. అల్క్వీమియా అంటే ఇనుమును పసిడిగా మార్చడం అని అర్థం. ట్రాన్స్‌ఫామింగ్ ఐడియాస్ టూ ఇన్నోవేషన్ అనే ట్యాగ్‌లైన్‌తో ఏర్పాటు చేసిన టెక్నోజీయాన్ థీంను మంగళవారం కళాశాల డైరెక్టర్ జీఆర్‌సీ.రెడ్డి ఆవిష్కరించారు. నిట్‌లో అక్టోబర్ అక్టోబర్ 27, 28, 29వ తేదీల్లో టెక్నోజియాన్‌ను అడ్వయిజర్, మెకానికల్ హెచ్‌ఓడీ బంగారుబాబు ఆధ్వర్యంలో స్టూడెంట్ కోఆర్డినేటర్ పీయూష్ కశ్యప్ సారథ్యంలో నిర్వహించనున్నారు. 31 మంది కోర్ టీం మెంబర్లుగా, రఘు పబ్లిసిటీ ఇన్‌చార్జిగా వ్యవహరించనున్నారు. కాగా నిట్‌లో టెక్నోజియాన్ థీం ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ జీఆర్సీరెడ్డి, డీన్‌స్టూడెంట్ వెల్ఫేర్ రమణరెడ్డి,రిజిస్ట్రార్ లక్ష్మారెడ్డి, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కోర్ టీంతో నిట్ డైరెక్టర్ జీఆర్సీ.రెడ్డి

జనవరిలో కొత్త మాస్టర్ ప్లాన్..

- నగరాభివృద్ధి దిశగా ముందుకు..
- 'కుడా' లే ఔట్ లేకుండా ప్లాట్లు అమ్మితే చర్యలు
- చెర్మన్ మర్రి యాదవరెడ్డి

కరీమాబాద్: వచ్చే ఏడాది జనవారిలో కొత్త మాస్టర్ ప్లాన్ రానున్నట్లు 'కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. మంగళవారం 'కుడా' కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'లీ అసోసియేట్స్ సంస్థ' మాస్టర్ ప్లాన్ రూపొందిస్తుందన్నారు. అప్పటికే వారు మూడు నెలలుగా 34 ఆర్గనైజేషన్స్, బిల్డర్స్, మేధావులు, మాజీ మేయర్లు, 'కుడా' చైర్మన్లు, వైస్ చైర్మన్‌లతో పాటు అన్ని వర్గాల వారి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. మొత్తం తొమ్మిది నెలలలో పూర్తిగా ఫీడ్ బ్యాక్ తీసుకుని జనవరిలో పూర్తిగా ప్లాన్ ప్రవేశపెడతామన్నారు. ఈ వారం రోజుల్లో మంత్రి కేటీఆర్ నగరానికి వచ్చి నగరాభివృద్ధిపై చర్చించనున్నట్లు వివరించారు. ^పీఓ అజిత్‌రెడ్డి, సెక్రటరీ మురళీధర్‌రావు, ఈఈ భీంరావ్, లీ అసోసియేట్స్ సంస్థ బాద్యులు రాకేష్ శుక్లా, పన్నీర్ సాల్వన్ ఉన్నారు.



మాట్లాడుతున్న మర్రి యాదవరెడ్డి

ద్వాదశ వర్ణాలతో అభిషేకం

కాజీపేట: కాజీపేటలోని శ్వేతార్కమూల గణపతి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణమహోత్సవాలలో భాగంగా మంగళవారం ద్వాదశ వర్ణాలతో సహస్రధారాభిషేకం నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకులు ఐనవోలు అనంతమల్లయ్య శర్మసిద్ధాంతి ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన 200మంది భక్తులకు గణపతి మాలాధారణ చేశారు. భక్తులు తీసుకొచ్చిన గరికలు, పూలతో శ్వేతార్కుడిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళ భక్తులు సామూహిక సహస్ర మోదక పూజను నిర్వహించారు. ప్రముఖ రచయిత, కవి డాక్టర్ వఝుల రంగాచార్యులుచే 'ఆధ్యాత్మికత నాడు–నేడు' అనే అంశంపై ఇచ్చిన ఉపన్యాసం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మహిళ భక్తులు భక్తిశ్రద్ధాలతో తీసిన నేల గంధంతో శ్వేతార్కుడు, ఆదిమూలగణపతిని అభిషేకించారు. అనంతరం దేవాలయ కార్యకర్తలు మట్టి విగ్రహాలను తయారుచేసి భక్తులకు పంపిణీచేశారు. భక్తులకు అన్నపూర్ణ కేంద్రంలో మహాన్నదానం చేశారు.



శ్వేతార్కుడికి ద్వాదశ వర్ణాలతో అభిషేకం చేస్తున్న అనంత మల్లయ్యశర్మ

రేపు గ్రేటర్ కౌన్సిల్ సమావేశం

వరంగల్ అర్బన్: వరంగల్ మహా నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి కార్యదర్శి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశానికి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం..

ర్యాలీ నిర్వహించిన చిందు కళాకారులు

హన్మకొండ చౌరస్తా: ప్రతిఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూ చిందు కళాకారులు మంగళ వారం వేయిస్తంభాల గుడి నుంచి హన్మకొండచౌరస్తా వరకు ర్యాలీ నిర్వ హించారు. 30వ డివిజన్ కార్పొరేటర్ బోడ డిన్నా ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని హన్మకొండ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అంతకుముందు ఆలయ అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ వేయి స్తంభాల ఆలయంలో మట్టి గణపయ్యలకు ప్రత్యేక పూజలు చేశారు.



ర్యాలీలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ సంపత్‌రావు, అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ, కార్పొరేటర్ డిన్నా తదితరులు

ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలి

డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్

హన్మకొండ అర్బన్: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ హరీష్‌రాజ్ అన్నారు. మంగళవారం హన్మకొండ సుబేదారిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాక్సిన్‌తో ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండని తెలిపారు. అనంతరం టీకాలు వేసుకున్న పిల్లలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. స్థానిక కార్పొరేటర్ మాధవీరెడ్డి, డీఈఎంఓ వి.అశోక్‌రెడ్డి, డీపీఎంఓ కేశవరెడ్డి, పుష్పలతారెడ్డి, సంధ్య, సువర్ణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గణపతి కళాశాలలో జాబ్ మేళా

కరీమాబాద్: రంగశాయిపేటలోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ చదివిన విద్యార్థులకు మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన 'బెస్ట్ ట్యాక్స్ ఫైలర్' కంపెనీ కోసం 160 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి 16 మందిని ఎంపిక చేసి నట్లు గణపతి విద్యాసంస్థల అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అమె రికా కంపెనీలో ఎంపికైన వారు ఎన్‌ఆర్‌ఐలకు సంబంధించిన ట్యాక్స్ రిట ర్న్‌లను తయారు చేసి అందజేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డాక్టర్ కె.తిరుపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామా చంద్రమౌ ళి, శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

సమ్మయ్య మృతి తీరని లోటు

- జిల్లా ప్రధాన జడ్జి తిరుమలాదేవి

వరంగల్ లీగల్: మాజీ మంత్రి, న్యాయవాది బొచ్చు సమ్మయ్య మృతి సమాజానికి తీరని లోటని జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి ఈద తిరుమలాదేవి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన సమ్మయ్యకు మంగళవారం జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. కాగా ఆయన మరణ వార్త తెలిసి మంగళవారం జిల్లా ప్రధాన కోర్టు హాల్‌లో జడ్జి తిరుమలదేవి నేతృత్వంలో సంతాప సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ న్యాయవాది బి.సోమేశ్వర్‌రావు సంతాప తీర్మానం ప్రతిపాదించగా, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిల్లా రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పలువురు న్యాయవాదులు సమ్మయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు జయరాజ్, జగ్జీవన్‌కుమార్, నారాయణబాబు, చిరంజీవులు, వసంత్‌పాటిల్, పద్మ,సత్యనారాయణ, రేటాలాల్‌చంద్, ఉమ, వాణి, శివరంజని, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తీగల జీవన్ గౌడ్, న్యాయవాదులు జయాకర్, విజయరావు, రాజమౌళి, సత్యనారాయణ, జయశంకర్, రమేషాబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

29న సిటిజన్ ఫోరం సమావేశం

హన్మకొండ చౌరస్తా: సామాజిక సేవ కోసం ముందుకొచ్చే యువతను ప్రోత్సహించేందుకు గాను ఈనెల 29న వరంగల్‌లోని కేఎంసీ ఎన్ ఆర్‌ఐ హాల్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ ఉప్పుల బాలరాజు తెలిపారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు 20 మంది తోకలిసి కమిటీలుఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 29న జరిగే సమావేశానికి జైళ్ల శాఖ డీజీ వీకేసింగ్ ముఖ్య అతిథిగా వస్తున్నారని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వివరాలకు 79976 35752 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. రమాదేవి, షేక్ దిల్‌దార్‌సుల్తానా, యాకూబ్ పాషా, ఎస్.విశ్వనాథ్ పాల్గొన్నారు.

దర్గాలో వైఎస్సార్ సీపీ నేతల ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కాజీపేట రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపొందాలని కోరుతూ మంగళవారం ఆ పార్టీ నేతలు కాజీపేట బియాబానీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా నేత నాగవెల్లి రజినీకాంత్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మదిలో ఇప్పటికీ చెరిగిపోకుండా ఉన్నాయని అన్నారు. ముస్లింల అభివృద్ధికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు కాయిత రాజ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నంద్యాల అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలిచితీరుతారని ధీమా వ్యక్తం చేశారు. కాజీపేట మండల అధ్యక్షుడు సిరికొండ రామేశ్వరాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ్ల రాజేష్‌రెడ్డి, ఎండీ.ముజఫరుద్దీన్‌ఖాన్, అలుగోజు రాజేంద్రాచారి, రాజేష్‌రెడ్డి, రాంమోహన్, అనిల్, విజయ్, అహ్మద్, పాషా పాల్గొన్నారు.

అమ్మా.. మట్టి గణపతినే పూజించు..

- హాస్టల్ నుంచి తల్లిదండ్రులకు ఉత్తరాలు పంపిన విద్యార్థులు



ఉత్తరాలను చూపిస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి: మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలని కోరుతూ పిల్లలు తమ తల్లిదండ్రులకు ఉత్తరాలను పోస్ట్ చేశారు. 55వ డివిజన్ ఎల్లాపురంలోని ఆర్బిట్ పాఠశాలలో మంగళవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ఉత్తరాలు రాశారు. మట్టి వినాయక విగ్రహాలతో కలిగే ప్రయోజనాల గురించి ఆ ఉత్తరాల్లో చక్కగా వివరించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ రసాయనాలతో చేసే పీఓపీ విగ్రహాలతో చెరువుల్లో నీరు కలుషితమవుతుందని తెలిపారు. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు. ఉపాధ్యాయులు కుమ్మరి మోహన్, హరికిషన్, వాసుదేవరెడ్డి, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మధుకర్‌కు ఎంఫిల్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని సోషియాలజీ పరిశోధకుడు కేతపాక మధుకర్‌కు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్.మహేందర్‌రెడ్డి తెలిపారు. 'ఎ సోషియాలజీ స్టడీ ఆఫ్ సూసైడ్స్ ఇన్ తెలంగాణ మూవ్‌మెంట్ విత్ రిగార్డ్ టూ సెకండ్ ఫేజ్ మూవ్‌మెంట్ ఫ్రం 2009-2014 అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికిగాను మధుకర్‌కు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. సోషియాలజీ ప్రొఫెసర్ టి.రమేష్ పర్యవేక్షణలో మధుకర్ తన ఎంఫిల్ డిగ్రీని పూర్తి చేశారు.

ఇద్దరికి 'లెజెండ్ ఆఫ్ ఇండియా' అవార్డు

కాశిబుగ్గ : వరంగల్ అర్బన్ జిల్లా చార్‌బౌలికి చెందిన వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, న్యాయ సలహాదారులు, న్యాయవాది ఆర్.ఆనందర్‌రావుకు లెజెండ్ ఆఫ్ ఇండియా అవార్డు వరించింది. భారతదేశ అభివృద్ధిలో వినియోగదారుల సంఘాల పాత్ర అనే అంశంపై ఈ నెల 20, 21వ తేదీల్లో గుంటూరులో జరిగిన జాతీయ సదస్సులో 11 రాష్ట్రాలకు చెందిన వినియోగదారుల ప్రతినిధులు పాల్గొనగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చక్రపాణి, ఆనందరావును అవార్డుకు ఎంపిక చేశారు. కాగా, ఈ అవార్డును ఇరువురు సోమవారం సాయంత్రం వినియోగదారుల సంఘాల జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అనంతేశ్వర్మ, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నవ సుబ్బారావుల చేతుల అందుకున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, కోచ్

వరంగల్ స్పోర్ట్స్: హన్మకొండలోని డ్రాగన్స్‌కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో సెప్టెంబర్ నెల 6 నుంచి 10 వరకు జరగనున్న జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బండారి సంతోష్ తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులు డి.సెయోదా వర్షిణి, టి ఆదిత్య, ఎ.జగదీష్, ఎండీ.ఆసియా.. పద్మాక్షికాల నీలోని స్వామి వివేకానంద పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ నేప థ్యంలో మంగళవారం స్కూల్ ప్రిన్సిపాల్ ఉమారావు.. విద్యార్థులను అభి నందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ జీవీ.ప్రసాద్

ఖిలా వరంగల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధిం చాలని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీవీ.ప్రసాద్ సూచించారు. మంగళ వారం వరంగల్ స్టేషన్‌రోడ్డులోని కృష్ణాకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రసాద్ హాజరై మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని అన్నారు. పేదరికం చదువుకు అడ్డురాదని, లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భూపాల్, వలంటీర్లు దినేష్, ప్రణయ్, విష్ణు, ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న ప్రసాద్ తదితరులు

విద్యార్థులకు అభినందన



విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కరస్పాండెంట్ ముక్తీశ్వర్

హన్మకొండ: మలేషియాలో జరగనున్న కరాటే పోటీల్లో పాల్గొనేందుకు హన్మకొండ కేఎల్ఎన్‌రెడ్డి కాలనీలోని ఎస్ఎంఆర్ ఎక్సలెన్స్ ప్లేవే స్కూల్ విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా విద్యార్థులు పెండ్యాల నిషాంత్‌రెడ్డి, పెద్దమ్మ శేషాంత్, కరాటే కోచ్ సోమ శ్రీధర్‌ను మంగళవారం స్కూల్‌లో కరస్పాండెంట్ వెలగందుల ముక్తీశ్వర్ అభినందించారు. ఈనెల 25, 26 తేదీల్లో వరల్డ్‌రెన్షుకాన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కౌలాలంపూ ర్‌లో జరగనున్న 7వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో నిషాంత్, శేషాంత్ పాల్గొంటారు. వివిధ దేశాల నుంచి 800 మంది క్రీడాకా రులు పాల్గొంటున్నారని కరస్పాండెంట్ ముక్తీశ్వర్ తెలిపారు. మే 19న దుబాయిలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో వీరు పాల్గొని బంగారు పత కాలు సాధించారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు

హన్మకొండ కల్చరల్:

వరంగల్‌లోని విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ఆధ్వ ర్యంలో మంగళవారం జరిగిన 'నెల నెలా వెన్నెల సంస్కృతి' కార్యక్రమం ఘనంగా జరిగింది. కళాశాల ఆవర ణలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరి యంలో కళాశాల ప్రిన్సిపాల్ కుప్పా పద్మజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతులను కట్టిపడేశాయి కర్ణాటక గాత్రం అధ్యాపకులు ఎస్.భాస్కర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సు విద్యా ర్థులు పురందరదాసు కీర్తన.. శరణు సిద్ధి వినాయకం, అమీర్.. కళ్యాణి రాగం మిశ్ర చాపు తాళంలో, సామి.. నిన్ను కోరి వర్ణం.. శంకరభరణం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

రాగం ఆదితాళంలో వినిపించారు. వై.భీమ్‌శంకర్ మృదంగం, ప్రణీత్ వయోలిన్ సహకారం అందించారు. అనంతరం వయోలిన్ అధ్యాపకులు జె. శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు మహతి రాగం ఆదితాళం, నటకురంజి వర్ణం ఆదితాళంలో శ్రావ్యంగా వాయించారు. హిందూస్థానీ గాత్రం అధ్యాపకులు అనుముల యోష ఆధ్వర్యంలో విద్యార్థులు రాగ్ బిలావల్ సర్‌గమ్ ధృత్‌ఖయాల్‌తాల్ తీన్‌తాల్ ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రాజయ్య హార్మోనియం సహకారం అందించారు. సితార్ అధ్యాపకులు జె. సత్యనారాయణ, మృదంగం అధ్యాప కులు వై.భీమ్‌శంకర్ ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించారు. పేరిణి నృత్య అధ్యాపకురాలు సీహెచ్.నవ్వజ పర్యవేక్షణలో విద్యార్థులు అద్భుతంగా నృత్యం చేశారు. చివరగా కళాశాల ప్రిన్సిపాల్, కూచిపూడి నృత్య అధ్యాప కురాలు కుప్పా పద్మజ ఆధ్వర్యంలో విద్యార్థులు అడవులు అనే అంశంపై నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గడ్డం శంకర్, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్వేతార్కమూల గణపతి దేవాలయంలో ..

కాజీపేట: కాజీపేటలోని శ్వేతార్కమూల గణపతి దేవాలయం ఆవరణలో మంగళవారం రాత్రి గిన్నీస్ బుక్ రికార్డు విజేత, సినిమా నృత్య దర్శకురాలు సీతారత్నం శిష్య బృందంచే సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. కోలాటం, సత్యభామ, శ్రీకృష్ణుల భామాకలాపం, వినా యకక చరిత్రలను కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఏసీపీ మురళీధర్



దాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఏసీపీ మురళీధర్

కేయూ క్యాంపస్: రక్తదానం ప్రాణదా నంతో సమానమని, 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని ఏసీపీ మురళీధర్ అన్నారు. ఏఐఎస్ ఎఫ్ 82వ వార్షికోత్సవాలను పురస్క రించుకుని మంగళవారం హన్మకొం డలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావా లన్నారు. రక్తదానం బాధ్యత గల పౌరుడి ఉత్తమ లక్షణమన్నారు. డొనేట్ బ్లడ్.. సేవ్ లైఫ్ అనే పేరుతో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదానం చేయడం అభినంద నీయమని కొనియాడారు. కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్‌మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ముందుకురావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అశోక్‌స్టాలిన్, రాష్ట్ర నాయకులు సిరబోయిన కరుణాకర్, సీఏ అనుమల శ్రీనివాస్, ఎంబీఎం బ్లడ్‌బ్యాం కోఆర్డినేటర్ కళ్యాణి, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా నాయకులు ల్యాదెల్ల శరత్, ఒస్కుల పవన్, నరేష్, గుగు లోతు వీరన్న, మూడు చంటి, గుగు లోతు స్రవంతి, జె.భరత్, ఎం. రంజిత, జి.హరీష్, రమ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త తీసుకెళ్తున్నారా.. వేస్తున్నారా!



జీసీఎంలోని డంపర్‌బిన్ నుంచి బయట పడుతున్న చెత్త

హన్మకొండ అర్బన్: నగరంలో చెత్తాచెదారం తరలించే వాహనాలు కొన్ని రోడ్లపైనే చెత్త వేసుకుంటూ వెళ్త న్నాయి. మహానగర పాలకసంస్థకు చెందిన వాహనం (నంబర్ ఏపీ 36టీబీ 2202)పై పూర్తిగా పాడైపోయిన డంపర్‌బిన్‌ను పెట్టుకుని బయలుదేరారు. హన్మకొండ నుంచి మడికొండ బయల్దేరిన ఈ వాహనం కాజీపేటకు చేరే సరికి డంపర్‌బిన్ నుంచి చెత్తంతా రోడ్లపైనే పడింది. ఈ విషయం స్థానికులు వాహనంలోని సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోలేదు.

ఉచిత వైద్య శిబిరం

విద్యారణ్యపురి: హన్మకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కోల్గేట్ సంస్థ సహకారంతో హన్మకొండ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దంతాల వ్యాధుల నివారణ గురించి డాక్టర్లు స్నేహ, రంజన్ వివ రించారు. హెచ్ఎంలు తిరువరంగం ప్రభాకర్, జిలుకర ఏకాంతం, ఫర్హానా, ఉపాధ్యాయులు శైలజ, కనీజ్, మంజుల, వసుమతి, సుజాత, అఫ్సరీ, జాహెదా, శోభ, అరుణ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ

ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్

మామునూరు: పోలీస్ శాఖలో వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను కట్టడి చేయాలని ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్ సూచించారు. వరంగల్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో మామునూరు ఏసీపీ శోభన్‌కుమార్ ఆధ్వర్యంలో (యఐ–మేళ) అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై క్రైం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పర్వతగిరి సీఐ సత్యనారాయణ, మామునూరు సీఐ శివరామయ్య, సీసీఆర్‌బీ సీఐ సంజీవరావు, ఐదు పోలీసు స్టేషన్ల పరిధిలోని ఎస్సైలు హాజరు కాగా పోలీస్ స్టేషన్‌లవారీగా దర్యాప్తు స్థాయిలో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను సేకరించి పరిష్కరించడం కోసం పలు సూచనలు చేశారు. ముఖ్యఅతిథిగా డీసీపీ ఇస్మాయిల్ హాజరై మాట్లాడారు. పోలీసులంటే ముందుగా ప్రజల్లో భయం తగ్గి గౌరవం పెరగాలని, పోలీసుల మాట తీరులో సమూల మార్పులు రావాలని సూచించారు. ఒకే వ్యక్తికి లాభం చేసే విధంగా ఆధికారులు విధులు నిర్వహించవద్దని, కేసుల పరిష్కారం విషయంలో ఎఫ్ఐఆర్ నమోదైన ప్రతి కేసుకు సంబంధించిన సీడీ ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను స్టేషన్ ఆధికారి చేతి రాతతో రాయాలని, దానికి ఏసీపీ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ రాయడం ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం కావడంతో పాటు నిందితులకు శిక్ష పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. తద్వారా ఫిర్యాదుదారులకు మనం న్యాయం చేసిన ట్లవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ఐదు పోలీసు స్టేషన్ల పరిధిలోని 65 పెండింగ్ కేసులను పరిష్కరించామని పేర్కొన్నారు. ఎస్సైలు రామకృష్ణ, నవీన్‌కుమార్, దీపక్, క్రాంతికుమార్, నాగరాజు, రైటర్లు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ ఇస్మాయిల్

అక్రమాలపై సీపీ సీరియస్

వరంగల్: నగరంలో డ్రంకెన్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ కొంతమంది ట్రాఫిక్ పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వచ్చిన ఆరోపణలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సీరియస్‌గా దృష్టి సారించినట్లు తెలిసింది. సాధారణంగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు రాత్రి 10గంటల వరకు నిర్వహిస్తున్నారు. టార్గెట్ పూర్తి కాగానే ట్రాఫిక్ పోలీసులు తమ డ్యూటీలు ముగించుకొని వెళ్లిన తర్వాత కొంత మంది పోలీసు సిబ్బంది ఈ తరహా సంఘటనలకు పాల్పడుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీస్‌కు చెందిన జీపు ఉన్న పరిసర ప్రాంతాల్లో ఇలాంటి వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ వాహనాల డ్రైవర్లకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉన్నట్లు తెలుస్తోంది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: విద్యుత్ లైన్లు మరమ్మతు చేస్తున్నందున ఈ నెల 23న(నేడు) నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ అర్బన్ డీఈఈ సామ్యా నాయక్ తెలిపారు. వరంగల్‌లోని ఏనుమాముల, సుందరయ్యనగర్, ఎన్టీఆర్ నగర్, మునలమ్మకుంట ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. హన్మకొండలోని పింజర్లవీధి, హన్మకొండ చౌరస్తా, నగరవీధి, రాయపుర, వేయిస్తంభాల దేవాలయం, గ్రంథాలయం ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్‌లోని సాబీర్ హోటల్, శాంతినగర్, సిద్దయ్య హోటల్, హరిరమాదేవి వీధి, తిలక్‌నగర్, దేవాలయం ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు వివరించారు.

'సీఐటీయూ ప్లీనరీని జయప్రదం చేయాలి'

హన్మకొండ చౌరస్తా: ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు హన్మకొండ ఎన్జీఓఎస్ కాలనీలో గల కళ్యాణి ఫంక్షన్ హాల్ లో జరగనున్న రాష్ట్ర ప్లీనరీ సమావేశాలకు కార్మిక, మేధావి వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాణి కోరారు. హన్మకొండ చౌరస్తాలోని జీవన్‌లాల్ కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం గండు సత్యం అధ్యక్షతన కార్మికుల సమావేశం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్లీనరీలో ఎండగడుతూ భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో గడ్డం శ్రీను, రమేష్, వేణు, రాజుమొగిళి, మల్లేష్, రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పెంచిన కూలి రేట్లు కార్మికులకు చెల్లించాలి

వరంగల్: ప్రభుత్వం చేనేత కార్మికులకు పెంచిన విధంగానే కూలీ రేట్లను చెల్లించాలని చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తవాడలోని పద్మశాలీ ఫంక్షన్‌హాల్‌లో కార్మికులు సమావేశమై సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షుడిగా పెండెం వెంకటయ్య, కార్యదర్శిగా కట్ల స్వామి, ఉపాధ్యక్షుడిగా కొమ్మాలు, అయిలయ్య, దేవులపల్లి సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా ఆడేపు మార్కండేయ, సామల పాపయ్య, ఆడేపు మల్లేషం, కోశాధికారిగా అకునూరి కుమారస్వామి, ఆర్గనైజర్లుగా కొండ రమేష్, వావిలాల రాజేందర్, మేర్గు సమ్మయ్య, సభ్యులుగా గుజ్జుల నర్సయ్య, బిక్షపతి, చిప్ప రమేష్, దాసరి సాంబయ్య, కొమాకుల రమేష్, కొంగ శ్రీరాములు, అయిత సమ్మయ్య, రమేష్, దేవులపల్లి కుమారస్వామి ఎన్నికైనట్లు తెలిపారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

ఐనవోలు(వర్ధన్నపేట): జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఉరి వేసుకున్న ఘటన మంగళవారం వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు మండలం నందనం శివారు రాంనగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఐనవోలు ఎస్సై నాగరాజు కథనం ప్రకారం రాంనగర్‌కు చెందిన ఉల్లెం గుల కొమురయ్య, లింగమ్మల మనుమడు నరికుక్కల శ్రీకాంత్(19) జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకున్నాడు. ఇదిలా ఉండగా 15 రోజుల క్రితం కూడా శ్రీకాంత్ డెటాల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స అందించడంతో ప్రమాదం తప్పిందన్నారు. తనకు తల్లి దూరమైందని, తండ్రి మృతి చెందాడని మనస్తాపంతో కుమిలిపోయేవాడన్నారు. సోమవారం పొలం పనులను తన తాత కొమురయ్యతో కలిసి పూర్తి చేసి తనకు మామి డి తోట వద్ద పని ఉందని తాతకు చెప్పి వెళ్లా డు. కొమురయ్య సాయంత్రం 6 గంటలకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం కొమురయ్య వ్యవసాయ బావి వద్ద ఉన్న ఎడ్లకు నీరు పెట్టడానికి వెళుతుండగా మామిడి చెట్టుకు శ్రీకాంత్ శవం వేలాడుతూ కనిపించింది. దిగ్భ్రాంతికి గురైన కొమురయ్య తన కుటుంబ సభ్యులకు తెలిపాడు. మృతుడి తాత కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్

శ్రీకాంత్ ఆత్మహత్యతో కుటుంబంలో విషాదం

కొమురయ్య, లింగమ్మ దంపతుల కూతురు కోమలకు జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం సముద్రాల గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరిపించారు. శ్రీకాంత్ గర్భంలో ఉండగానే తండ్రి రాజు మృతి చెందాడు. అనంతరం కోమలకు మరొకరితో వివాహం జరిపించి శ్రీకాంత్‌ను తాత కొమురయ్యనే సాకి పెంచి పెద్ద చేశాడు. ఈ క్రమంలో మృతుడు శ్రీకాంత్ తీవ్ర మనో వేదనకు గురయ్యేవాడని అన్నారు. శ్రీకాంత్ ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

పార్టీలో 'చేనేత సెల్' ఏర్పాటు చేయాలి

'పొన్నాల'కు కార్మికుల వినతి

వరంగల్: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా చేనేత విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని వరంగల్ చేనేత కార్మికులు పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను కోరారు. ఈ మేరకు గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం రాంనగర్‌లో లక్ష్మయ్యకు వినతి పత్రం అందజేశారు. చేనేత కార్మికుల సంఘం అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు, కొండేటి శ్రీధర్, కత్తి వెంకటస్వామి, ఈవీ.శ్రీనివాసరావు, బట్టి శ్రీను, పింగళి వెంకట్‌రెడ్డి, చేనేత నాయకులు పెండెం వెంకటయ్య, కొమ్మాలు, కట్ల స్వామి, సామల అయిలయ్య, దేవులపల్లి సమ్మయ్య, మార్కండేయ, పాపయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.


పొన్నాలకు వినతి పత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు, నాయకులు

కాజీపేటలో పోలీసుల విస్తృత తనిఖీలు

కాజీపేట రూరల్: హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్, గోకుల్ చాట్ వద్ద ఉగ్రవాదులు జరిపిన బాంబు పేలుళ్ల ఘటన రోజు సందర్భంగా కాజీపేట జంక్షన్‌లో మంగళవారం జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వే డీజీ ఆదేశానుసారం కాజీపేట జీఆర్పీ సీఐ వెంకటేష్, ఆర్పీఎఫ్ సీఐ వీరన్న ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు జీఆర్పీ ఎస్ఐ దయాకర్ తెలిపారు. రైల్వే స్టేషన్‌లో, రైళ్లలో, ప్రయాణికుల వేచి ఉండు గదులు, ప్లాట్‌ఫాంలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ప్రయాణికున్ని, లగేజీలను, రైళ్లను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. ఆర్పీఎఫ్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కాజీపేట జంక్షన్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

వైద్య సేవలు

ఎంజీఎంలో బుధవారం ఓపీ వివరాలు

మెడిసిన్	: కె.రమేష్, ఎం.పవన్‌కుమార్, పీఎస్వీ.రమణమూర్తి
సర్జికల్	: అశోక్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, రమేష్‌కుమార్
ఆర్థో	: లక్ష్మీనారాయణ, విశ్వనాథ్‌నాయక్, లకావత్ వెంకట్
పిల్లల విభాగం	: పి.రమేష్, వాసుదేవ్
ఈఎన్‌టీ	: పరుశరాం, అశోక్‌రెడ్డి, హరీష్‌చంద్రారెడ్డి
డెంటల్	: మల్లేశ్వర్, సుజిత,వనిత
ఎండోక్రైనాలజీ	: శ్రీధర్
సైకియాట్రిస్ట్	: డాక్టర్ గౌతమ్
డెర్మటాలజీ	: భాగ్యరేఖ, వసంతకుమారి



ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారు. – ఎంజీఎం

వెండితెర — తెలుగు / హిందీ / ఇంగ్లిష్



తెలుగు :

లై: వెంకట్రామ (వరంగల్–8702444344) 12.00, 3.00, 7.00, 10.00; లక్ష్మణ్ (వరంగల్ – 989415388) 12.00, 3.00, 6.45, 9.45;

జయజానకీ నాయక : రాధిక (వరంగల్– 0870 6664566) 11.45, 3.00, 7.00, 10.00; అశోక (హన్మ కొండ) 11.00, 2.00, 6.00, 9.00; 10.00;

ఆనందో బ్రహ్మ : జెమినీ మయూరి (వరంగల్– 9346218806), 12.00, 3.00, 7.00, 10.00,

ఫిదా : రామ్(వరంగల్ 9989415388), 11.45, 2.45, 6.45, 10.00; అమృత (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00, భవాని (కాజీపేట) 0870 2576134), 11.00, 2.00, 6.00, 9.00;

నేనే రాజు నేనే మంత్రి : దేవి (వరంగల్ – 0870 2420822), 12.00, 3.00, 7.00, 10.00;జెమిని(వరంగల్–346218806), 12.00, 3.00, 7.00, 10.00, ఏషియన్ విజయ (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00,

గౌతమ్‌నంద : శాంభవి (కాజీపేట –087025761 34),11.00, 2.00, 6.00, 9.00;

ఎలియన్ కొవెనెంట్ : శ్రీనటరాజ్ (వరంగల్ – 9959038699),12.00, 3.00, 7.00, 10.00;

రామకృష్ణ : రామకృష్ణ (వరంగల్) 12.00, 300, 6.30, 9.30;

మెడాక్స్ ఎస్–2 : జయజానకీ నాయక, ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ, అన్నబెల్లి , లై

ఏషియన్ సినిమాస్ : జయజానకీ నాయక , ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, ఆనందో బ్రహ్మ, టాయిలెట్– ఏక్‌ప్రేమ్‌కథ

మట్టి గణపతినే పూజిద్దాం..

ర్యాలీ నిర్వహించిన చిందు కళాకారులు

హన్మకొండ చౌరస్తా: ప్రతిఒక్కరూ మట్టి గణపతులనే పూజించి పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూ చిందు కళాకారులు మంగళవారం వేయిస్తంభాల గుడి నుంచి హన్మకొండచౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. 30వ డివిజన్ కార్పొరేటర్ బోడ డిన్నా ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని హన్మకొండ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అంతకుముందు ఆలయ అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ వేయి స్తంభాల ఆలయంలో మట్టి గణపయ్యలకు ప్రత్యేక పూజలు చేశారు.



ర్యాలీలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ సంపత్‌రావు, అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ, కార్పొరేటర్ డిన్నా తదితరులు

ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలి

డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్


విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్

హన్మకొండ అర్బన్: తొమ్మిది నెలల నంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్లు వేయించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ హరీష్‌రాజ్ అన్నారు. మంగళవారం హన్మకొండ సుబేదారిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాక్సిన్‌తో ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ ఉండని తెలిపారు. అనంతరం టీకాలు వేసుకున్న పిల్లలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. స్థానిక కార్పొరేటర్ మాధవీరెడ్డి, డీఈఎంఓ వి.అశోక్‌రెడ్డి, డీపీఎంఓ కేశవరెడ్డి, పుష్పలతారెడ్డి, సంధ్య, సువర్ణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గణపతి కళాశాలలో జాబ్ మేళా

కరీమాబాద్: రంగశాయిపేటలోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ చదివిన విద్యార్థులకు మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన 'బెస్ట్ ట్యాక్స్ ఫైలర్' కంపెనీ కోసం 160 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి 16 మందిని ఎంపిక చేసినట్లు గణపతి విద్యాసంస్థల అధ్యక్షులు రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అమెరికా కంపెనీలో ఎంపికైన వారు ఎన్‌ఆర్‌ఐలకు సంబంధించిన ట్యాక్స్ రిటర్న్‌లను తయారు చేసి అందజేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.తిరుపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామా చంద్రమౌళి, శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, కోచ్

వరంగల్ స్పోర్ట్స్: హన్మకొండలోని డ్రాగన్స్‌కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్ సంస్థలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో సెప్టెంబర్ నెల 6 నుంచి 10 వరకు జరగనున్న జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బండారి సంతోష్ తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులు డి.సెయోదా వర్షిణి, టి ఆదిత్య, ఎ.జగదీష్, ఎండీ.ఆసియా.. పద్మాక్షికాలనీలోని స్వామి వివేకానంద పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్కూల్ ప్రిన్సిపాల్ ఉమారావు.. విద్యార్థులను అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ జీవీ. ప్రసాద్

ఖిలా వరంగల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జీవీ.ప్రసాద్ సూచించారు. మంగళవారం వరంగల్ స్టేషన్‌రోడ్డులోని కృష్ణాకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రసాద్ హాజరై మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని అన్నారు. పేదరికం చదువుకు అడ్డురాదని, లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భూపాల్, వలంటీర్లు దినేష్, ప్రణయ్, విష్ణు, ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేస్తున్న ప్రసాద్ తదితరులు

విద్యార్థులకు అభినందన



విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కరస్పాండెంట్ ముక్తీశ్వర్

హన్మకొండ: మలేషియాలో జరగనున్న కరాటే పోటీల్లో పాల్గొనేందుకు హన్మకొండ కేఎల్‌ఎన్‌రెడ్డి కాలనీలోని ఎస్‌ఎంఆర్ ఎక్సలెన్స్ ప్లేవే స్కూల్ విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా విద్యార్థులు పెండ్యాల నిషాంత్‌రెడ్డి, పెద్దమ్మ శేషాంత్, కరాటే కోచ్ సోమ శ్రీధర్‌ను మంగళవారం స్కూల్‌లో కరస్పాండెంట్ వెలగందుల ముక్తీశ్వర్ అభినందించారు. ఈనెల 25, 26 తేదీల్లో వరల్డ్‌రెన్షుకాన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కౌలాలంపూర్‌లో జరగన్ను 7వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో నిషాంత్, శేషాంత్ పాల్గొంటారు. వివిధ దేశాల నుంచి 800 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని కరస్పాండెంట్ ముక్తీశ్వర్ తెలిపారు. మే 19న దుబాయిలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో వీరు పాల్గొని బంగారు పతకాలు సాధించారు.

సమ్మయ్య మృతి తీరని లోటు

- జిల్లా ప్రధాన జడ్జి తిరుమలాదేవి

వరంగల్ లీగల్: మాజీ మంత్రి, న్యాయవాది బొచ్చు సమ్మయ్య మృతి సమాజానికి తీరని లోటని జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి ఈద తిరుమలాదేవి అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన సమ్మయ్యకు మంగళవారం జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. కాగా ఆయన మరణ వార్త తెలిసి మంగళవారం జిల్లా ప్రధాన కోర్టు హాల్‌లో జడ్జి తిరుమలదేవి నేతృత్వంలో సంతాప సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ న్యాయవాది బి.సోమేశ్వర్‌రావు సంతాప తీర్మానం ప్రతిపాదించగా, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిల్లా రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పలువురు న్యాయవాదులు సమ్మయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు జయరాజ్, జగ్జీవన్‌కుమార్, నారాయణబాబు, చిరంజీవులు, వసంత్‌పాటిల్, పద్మ,సత్యనారాయణ, రీటాలాల్‌చంద్, ఉమ, వాణి, శివరంజని, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తీగల జీవన్ గౌడ్, న్యాయవాదులు జయాకర్, విజయరావు, రాజమౌళి, సత్యనారాయణ, జయశంకర్, రమేష్‌బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

29న సిటిజన్ ఫోరం సమావేశం

హన్మకొండ చౌరస్తా: సామాజిక సేవ కోసం ముందుకొచ్చే యువతను ప్రోత్సహించేందుకుగాను ఈనెల 29న వరంగల్‌లోని కేఎంసీ ఎన్‌ఆర్‌ఐ హాల్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ ఉప్పుల బాలరాజు తెలిపారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు 20 మందితోకలిసి కమిటీలుఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 29న జరిగే సమావేశానికి జైళ్ల శాఖ డీజీ వీకేసింగ్ ముఖ్య అతిథిగా వస్తున్నారని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వివరాలకు 79976 35752 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. రమాదేవి, షేక్ దిల్‌దార్‌సుల్తానా, యాకూబ్ పాషా, ఎస్.విశ్వనాథ్ పాల్గొన్నారు.

దర్గాలో వైఎస్సార్ సీపీ నేతల ప్రార్థనలు

కాజీపేట రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపొందాలని కోరుతూ మంగళవారం ఆ పార్టీ నేతలు కాజీపేట బియాబానీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా నేత నాగవెల్లి రజినీకాంత్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మదిలో ఇప్పటికీ చెరిగిపోకుండా ఉన్నాయని అన్నారు. ముస్లింల అభివృద్ధికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు కాయిత రాజ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నంద్యాల అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలిచితీరుతారని ధీమా వ్యక్తం చేశారు. కాజీపేట మండల అధ్యక్షుడు సిరికొండ రామేశ్వరాచారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ్ల రాజేష్‌రెడ్డి, ఎండీ.ముజఫరుద్దీన్‌ఖాన్, అలుగోజు రాజేంద్రాచారి, రాజేష్‌రెడ్డి, రాంమోహన్, అనిల్, విజయ్, అహ్మద్, పాషా పాల్గొన్నారు.


ప్రార్థనలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమ్మా.. మట్టి గణపతినే పూజించు..

- హాస్టల్ నుంచి తల్లిదండ్రులకు ఉత్తరాలు పంపిన విద్యార్థులు


ఉత్తరాలను చూపిస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి: మట్టితో చేసిన వినాయక విగ్రహాలనే పూజించాలని కోరుతూ పిల్లలు తమ తల్లిదండ్రులకు ఉత్తరాలను పోస్ట్ చేశారు. 55వ డివిజన్ ఎల్లాపురంలోని ఆర్బిట్ పాఠశాలలో మంగళవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ఉత్తరాలు రాశారు. మట్టి వినాయక విగ్రహాలతో కలిగే ప్రయోజనాల గురంచి ఆ ఉత్తరాల్లో చక్కగా వివరించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ రసాయనాలతో చేసే పీఓపీ విగ్రహాలతో చెరువుల్లో నీరు కలుషితమవుతుందని తెలిపారు. ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని కోరారు. ఉపాధ్యాయులు కుమ్మరి మోహన్, హరికిషన్, వాసుదేవరెడ్డి, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మధుకర్‌కు ఎంఫిల్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని సోషియాలజీ పరిశోధకుడు కేతపాక మధుకర్‌కు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్.మహేందర్‌రెడ్డి తెలిపారు. 'ఎ సోషియాలజీ స్టడీ ఆఫ్ సూసైడ్స్ ఇన్ తెలంగాణ మూవ్‌మెంట్ విత్ రిగార్డ్ టూ సెకండ్ ఫేజ్ మూవ్‌మెంట్ ఫ్రం 2009–2014 అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికిగాను మధుకర్‌కు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. సోషియాలజీ ప్రొఫెసర్ టి.రమేష్ పర్యవేక్షణలో మధుకర్ తన ఎంఫిల్ డిగ్రీని పూర్తి చేశారు.

ఇద్దరికి 'లెజెండ్ ఆఫ్ ఇండియా' అవార్డు

కాశిబుగ్గ : వరంగల్ అర్బన్ జిల్లా చార్‌బౌళికి చెందిన వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, న్యాయ సలహాదారులు, న్యాయవాది ఆర్.ఆనందర్‌రావుకు లెజెండ్ ఆఫ్ ఇండియా అవార్డు వరించింది. భారతదేశ అభివృద్ధిలో వినియోగదారుల సంఘాల పాత్ర అనే అంశంపై ఈ నెల 20, 21వ తేదీల్లో గుంటూరులో జరిగిన జాతీయ సదస్సులో 11 రాష్ట్రాలకు చెందిన వినియోగదారుల ప్రతినిధులు పాల్గొనగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి చక్రపాణి, ఆనందరావును అవార్డుకు ఎంపిక చేశారు. కాగా, ఈ అవార్డును ఇరువురు సోమవారం సాయంత్రం వినియోగదారుల సంఘాల జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అనంత్‌శర్మ, రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నవ సుబ్బారావుల చేతుల అందుకున్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు

హన్మకొండ కల్చరల్:

వరంగల్‌లోని విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'నెల నెలా వెన్నెల సంస్కృతి' కార్యక్రమం ఘనంగా జరిగింది. కళాశాల ఆవరణలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియంలో కళాశాల ప్రిన్సిపాల్ కుప్పా పద్మజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతులను కట్టిపడేశాయి కర్ణాటక గాత్రం అధ్యాపకులు ఎస్.భాస్కర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సు విద్యార్థులు పురందరదాసు కీర్తన.. శరణు సిద్ధి వినాయకం, అమీర్.. కళ్యాణి రాగం మిశ్ర చాపు తాళంలో, సామి.. నిన్ను కోరి వర్ణం.. శంకరభరణం రాగం ఆదితాళంలో వినిపించారు. వై.భీమ్‌శంకర్ మృదంగం, ప్రణీత్ వయోలిన్ సహకారం అందించారు. అనంతరం వయోలిన్ అధ్యాపకులు జె. శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులు మళహరి రాగం ఆదితాళం, నటకురంజి వర్ణం ఆదితాళంలో శ్రావ్యంగా వాయించారు. హిందూస్థానీ గాత్రం అధ్యాపకులు అనుముల యోష ఆధ్వర్యంలో విద్యార్థులు రాగ్ బిలావల్ సర్‌గమ్ ధృత్‌ఖయాల్‌తాల్ తీన్‌తాల్ ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రాజయ్య హార్మోనియం సహకారం అందించారు. సితార్ అధ్యాపకులు జె. సత్యనారాయణ, మృదంగ అధ్యాపకులు వై.భీమ్‌శంకర్ ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శించారు. పేరిణి నృత్య అధ్యాపకురాలు సీహెచ్.నవ్యజ పర్యవేక్షనలో విద్యార్థులు అద్భుతంగా నృత్యం చేశారు. చివరగా కళాశాల ప్రిన్సిపాల్, కూచిపూడి నృత్య అధ్యాపకురాలు కుప్పా పద్మజ ఆధ్వర్యంలో విద్యార్థులు అడవులు అనే అంశంపై నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గడ్డం శంకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

శ్వేతార్కమూల గణపతి దేవాలయంలో ..

కాజీపేట: కాజీపేటలోని శ్వేతార్కమూల గణపతి దేవాలయం ఆవరణలో మంగళవారం రాత్రి గిన్నీస్ బుక్ రికార్డు విజేత, సినిమా నృత్య దర్శకురాలు సీతారత్నం శిష్య బృందంచే సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. కోలాటం, సత్యభామ, శ్రీకృష్ణుల భామాకలాపం, వినాయక చరిత్రలను కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.


నృత్యం చేస్తున్న కళాకారులు

చెత్త తీసుకెళ్తున్నారా.. వేస్తున్నారా!


డీసీఎంలోని డంపర్‌బిన్ నుంచి బయట పడుతున్న చెత్త

హన్మకొండ అర్బన్: నగరంలో చెత్తాచెదారం తరలించే వాహనాలు కొన్ని రోడ్లపైనే చెత్త వేసుకుంటూ వెళ్తున్నాయి. మహానగర పాలకసంస్థకు చెందిన వాహనం (నంబర్ ఏపీ 36టీబీ 2202)పై పూర్తిగా పాడైపోయిన డంపర్‌బిన్‌ను పెట్టుకుని బయలుదేరారు. హన్మకొండ నుంచి మడికొండ బయల్దేరిన ఈ వాహనం కాజీపేటకు చేరే సరికి డంపర్‌బిన్ నుంచి చెత్తంతా రోడ్డపైనే పడింది. ఈ విషయం స్థానికులు వాహనంలోని సిబ్బందికి చెప్పినా వారు పట్టించుకోలేదు.

ఉచిత వైద్య శిబిరం

విద్యారణ్యపురి: హన్మకొండలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కోల్గేట్ సంస్థ సహకారంతో హన్మకొండ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాల వ్యాధుల నివారణ గురించి డాక్టర్లు స్నేహ, రంజన్ వివరించారు. హెచ్‌ఎంలు తిరువరంగం ప్రభాకర్, జిలుకర ఏకాంతం, ఫర్హానా, ఉపాధ్యాయులు శైలజ, కనీజ్, మంజుల, వసుమతి, సుజాత, అఫ్సరీ, జాహెదా, శోభ, అరుణ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- ఏసీపీ మురళీధర్


దాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఏసీపీ మురళీధర్

కేయూ క్యాంపస్: రక్తదానం ప్రాణదానంతో సమానమని, 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని ఏసీపీ మురళీధర్ అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ 82వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. రక్తదానం బాధ్యత గల పౌరుడి ఉత్తమ లక్షణమన్నారు. డొనేట్ బ్లడ్.. సేవ్ లైఫ్ అనే పేరుతో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మోగా రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్‌మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ముందుకురావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి అశోక్‌స్టాలిన్, రాష్ట్ర నాయకులు సిరబోయిన కరుణాకర్, సీఏ అనుమల శ్రీనివాస్, ఎంజీఎం బ్లడ్‌బ్యాం కోఆర్డినేటర్ కళ్యాణి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు ల్యాదెల్ల శరత్, ఒస్కుల పవన్, నరేష్, గుగులోతు వీరన్న, మూడు చంటి, గుగులోతు స్రవంతి, జె.భరత్, ఎం. రంజిత, జి.హరీష్, రమ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.